# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 157, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 26 - ఆగష్టు - 2025


## అమెరికా అధిక సుంకాలపై స్పందించిన ఆర్బీఐ గవర్నర్




భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై ఆర్బీఐ గవర్నర్ ఆశాభావం

అమెరికా సుంకాల ప్రభావం స్వల్పమేనని వెల్లడి

11 నెలల దిగుమతులకు సరిపడా విదేశీ నిల్వలు

## మంత్రులను తొలగించే బిల్లును మోదీ తనకు కూడా వర్తింపజేసుకున్నారు: అమిత్ షా

ప్రధాని, సీఎంలు 30 రోజులు జైల్లో ఉంటే పదవి కోల్పోతారని వెల్లడి




ఈ నిబంధన మోదీకి కూడా వర్తిస్తుందని స్పష్టీకరణ

జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం ప్రజాస్వామ్యానికి అవమానమన్న హోంమంత్రి

## స్వదేశీ ఉద్యమానికి యువతే నాయకత్వం వహించాలి: ప్రధాని మోదీ పిలుపు

అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ బాలికల హాస్టల్‌కు వీడియో సందేశం ద్వారా శంకుస్థాపన




స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు, యువతకు ప్రధాని మోదీ పిలుపు

'ఇక్కడ స్వదేశీ వస్తువులే అమ్ముతాం' అని బోర్డులు పెట్టాలని దుకాణదారులకు సూచన

## ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం... రేపు బీహార్ కు!

ఢిల్లీకి బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై న్యాయసలహా తీసుకోనున్న నేతలు

ఈనెల 27న బీహార్‌లో రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొననున్న సీఎం, మంత్రులు



హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశంలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కుముడులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మిగతా..2లో

## నేను ఓయూకు ఎందుకు రావొద్దు.. ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి

### ఉస్మానియా లేకపోతే తెలంగాణ లేదు

- ★ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారు
- ★ ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది
- ★ తెలంగాణలో ఏనుగులు లేవు.. మృగాలు లేవు
- ★ ప్రొఫెసర్ కోదండరాంను 15 రోజుల్లో చట్ట సభకు పంపుతా. ఎవరు అడ్డం వస్తారో చూస్తా.





> తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే తో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది. ఉస్మానియా నుంచే పీవీ ధిక్కార స్వరాన్ని వినిపించారు. ఓ జార్జిరెడ్డి, ఓ గద్దర్‌ను అందించిన గడ్డ ఈ ఉస్మానియా వర్సిటీ. మన యూనివర్సిటీలకు మన తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టుకున్నాం. సామాజిక న్యాయంతో వీసీలను నియమించాం.

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉస్మానియా లేకపోతే తెలంగాణ లేదన్నారు. ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించిందని గుర్తు చేసుకున్నారు. కుట్ర పూరితంగా ఓయూను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు అంటూ ఆరోపించారు. తాను మళ్లీ ఓయూకు వస్తానని.. విద్యార్థులతో మాట్లాడతానని చెప్పుకొచ్చారు.

ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ భవనాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అలాగే, గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, మిగతా..2లో




## దేశంలో అత్యంత సంపన్న జిల్లాగా రంగారెడ్డి హైదరాబాద్

- నంబర్ 1 స్థానంలో రంగారెడ్డి జిల్లా
- రెండో స్థానంలో గురుగ్రామ్
- మూడో స్థానంలో బెంగళూరు అర్బన్
- నాలుగో స్థానంలో నోయిడా
- ఐదో స్థానంలో సోలన్

ఆరవ స్థానంలో గోవా

## తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్




తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులతో పాటు ఆర్టీసీ ఆసుపత్రుల్లో 7 పోస్టులను భర్తీకి ప్రకటన



## 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ.. సీఎం రేవంత్ సంచలన ప్రకటన

- ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసింది
- బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారు
- ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారు
- ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం



## చిరంజీవి ఉదారత.. ఏపీ సీఎం సహాయ నిధికి కోటి రూపాయల విరాళం

- సీఎం చంద్రబాబును నేరుగా కలిసి చెక్కు అందజేత
- రాష్ట్ర ప్రజల సంక్షేమం, విపత్తుల కోసమే ఈ సాయం అని వెల్లడి
- చిరంజీవి సామాజిక బాధ్యతను ప్రశంసించిన ముఖ్యమంత్రి
- సోషల్ మీడియాలో చిరంజీవిపై ప్రశంసల వెల్లువ

## తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు మంత్రి నారా లోకేశ్ ఆమోదం

'తల్లికి వందనం' పథకానికి నిధులు విడుదల

మొత్తం రూ. 325 కోట్లు మంజూరు చేస్తూ లోకేశ్ కీలక నిర్ణయం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లులకు ఆర్థిక చేయూత

త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ

వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరిస్తూ, రూ. 325 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు త్వరలోనే ఆర్థిక సహాయం అందనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న మిగతా..2లో

## జగ్ దీప్ ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశాని ఆరోపణలు.. అమిత్ షా ఏమన్నారంటే?

అనారోగ్యం కారణంగా ధన్ ఖడ్ రాజీనామా




ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేసిన కేంద్ర హోంమంత్రి

సభలో ప్రధానికి, మంత్రులకు అందరికీ ఆయన ధన్యవాదాలు చెప్పారన్న షా

## ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు



- ★ గురుకుల విద్యార్థులను అభినందించిన సీఎం చంద్రబాబు
- ★ ఐఐటీ, నిట్, నీట్ లలో విజేతలుగా నిలిచిన 55 మంది విద్యార్థులు
- ★ సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థులు
- ★ ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు
- ★ పేదరికం నుంచి వచ్చి ప్రతిభ చూపారంటూ సీఎం ప్రశంస



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఈ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన సీఎం, వారి విజయాలను కొనియాడారు. పేదరికాన్ని జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. తమ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గురుకులాల్లో లభించిన నాణ్యమైన విద్య ఎంతగానో దోహదపడ్డాయని విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని వారు పేర్కొన్నారు.

## ఆనంద్ మహీంద్రా పోస్టుపై స్పందించిన సీఎం చంద్రబాబు .. అతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం



ఏపీలో బీచ్‌లపై ప్రముఖ ఆంగ్లపత్రికలో కథనం

ఆ కథనాన్ని ఎక్స్ లో పోస్టు చేసిన ఆనంద్ మహీంద్రా

దిండి లాంటి ఎన్నో అందమైన ప్రదేశాలు రాష్ట్రంలో ఉన్నాయన్న సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. మిగతా..2లో

శుభోదయం!
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

జనరల్ న్యూస్

మంగళవారం - 26 - ఆగష్టు - 2025

## జగ్ దీప్ ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశాని
# ఆరోపణలు.. అమిత్ షా ఏమన్నారంటే?

ఢిల్లీ: మాజీ ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. ధన్ ఖడ్ తో బలవంతంగా రాజీనామా చేయించారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష నాయకులు మరో సంచలన ఆరోపణ చేశారు. ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశారని, అందుకే ఆయన బయట కనిపించడంలేదని ఆరోపించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత ఇప్పటి వరకూ ధన్ ఖడ్ బయట ఎక్కడా కనిపించలేదని గుర్తుచేశారు. తాజాగా ఈ ఆరోపణలపై అమిత్ షా స్పందించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. జగ్ దీప్ ధన్ ఖడ్ రాజీనామాకు సంబంధించి ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అనారోగ్య కారణాల వల్ల పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్ ఖడ్ తన రాజీనామా లేఖలో స్పష్టంగా పేర్కొన్నారని షా తెలిపారు. రాజ్యసభలో ధన్ ఖడ్ రాజీనామా విషయం వెల్లడించి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఇతర మంత్రులు, సభ్యులు, అధికారులు, సహాయక సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారని అమిత్ షా గుర్తుచేశారు. ధన్ ఖడ్ హౌస్ అరెస్ట్ అంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించాల్సిన అవసరమే లేదని షా కొట్టిపారేశారు.

## తెలంగాణ ఆరోగ్య శాఖలో
# 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న 1623 పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం నియామక ప్రకటన జారీ చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులతో పాటు ఆర్టీసీ ఆసుపత్రుల్లో 7 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. అర్హత కలిగిన వైద్యులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. వచ్చే నెల 8 న ప్రారంభం కానున్న దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 22వ తేదీన ముగుస్తుందని తెలిపింది. జోన్ ల వారీగా భర్తీ చేపట్టనున్న ఈ పోస్టులలో మల్టీజోన్ 1లో 858, మల్టీజోన్ 2లో 765 ఖాళీలు వున్నాయి. కాంట్రాక్ట్ విధానంలో ఇప్పటికే పనిచేస్తున్న వైద్యులకు పోస్టుల భర్తీలో 20 పాయింట్లు కేటాయిస్తామని అధికారులు వివరించారు. కాగా, విభాగాల వారీగా పోస్టులు, ఇతర అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్ చూడాలని పేర్కొన్నారు.

## చిరంజీవి ఉదారత..
# ఏపీ సీఎం సహాయ నిధికి కోటి రూపాయల విరాళం

అమరావతి: మెగాస్టార్ చిరంజీవి తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తన మద్దతు తెలుపుతూ, సీఎం సహాయ నిధికి కోటి రూపాయల భారీ విరాళాన్ని అందించారు. సీఎం చంద్రబాబును స్వయంగా కలిసి, ఈ విరాళానికి సంబంధించిన చెక్కును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, ప్రకృతి విపత్తులు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులను ఆదుకునేందుకు ఈ నిధి ఉపయోగపడుతుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. చిరంజీవి అందించిన సాయం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. "చిరంజీవి ఎప్పుడూ సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇస్తారు. ప్రజల కోసం, సేవా కార్యక్రమాల కోసం ఆయన చేసే కృషి ప్రశంసనీయం" అని చంద్రబాబు అన్నారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మెగాస్టార్ సేవాగుణాన్ని అభినందిస్తూ ఆయన అభిమానులు "చిరు రియల్ హీరో" అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటికే చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవలతో ఎందరికో అండగా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ విరాళం ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఆనంద్ మహీంద్రా పోస్టుపై స్పందించిన సీఎం చంద్రబాబు ..
# అతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం

మొదటి పేజి తరువాయి

ఏపీలోని బీచ్‌ల గురించి ఓ ప్రముఖ ఆంగ్లపత్రికలో వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఆనంద్ మహీంద్రా చేసిన సోషల్ మీడియా పోస్టుకు స్పందనగా సీఎం చంద్రబాబు 'ఎక్స్' (పూర్వపు ట్విట్టర్) వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. "దిండి లాంటి ఎన్నో అందమైన ప్రదేశాలు మా రాష్ట్రంలో ఉన్నాయి. పర్యాటకం సంస్కృతుల్ని అనుసంధానిస్తుంది, ఉపాధిని సృష్టిస్తుంది, అభివృద్ధికి బాటలు వేస్తుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆధ్యాత్మిక వారసత్వ ప్రదేశాలు, ప్రకృతి సౌందర్యం, సముద్రతీర ప్రాంతాలను అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆతిథ్య రంగ ప్రముఖులను కూడా రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సాంకేతికత, పర్యాటకం, ఆతిథ్య రంగాల్లో ప్రైవేట్ భాగస్వామ్యాలను ఆకర్షించాలన్న దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోంది.

## ఢిల్లీకి బయల్దేరిన తెలంగాణ
# సీఎం, డిప్యూటీ సీఎం...

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశంలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కుముడులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీకి పయనమయ్యారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో వారు చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు రాష్ట్రపతి వద్ద, ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంపై న్యాయసలహా తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఢిల్లీ పర్యటన ముగిసిన తర్వాత వీరు ఎల్లుండి (ఆగస్టు 27) బీహార్ వెళ్లనున్నారు. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టనున్న ఎన్నికల పాదయాత్రలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు తెలంగాణ మంత్రులు కూడా ఈ యాత్రకు హాజరుకానున్నారు.

## తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులకు
# మంత్రి నారా లోకేశ్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని రూపొందించారు. పేదరికం కారణంగా పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యా రంగంలో తాము చేపడుతున్న సంస్కరణల్లో ఇదొక ముఖ్యమైన భాగమని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తాజాగా విడుదలైన ఈ నిధులతో, పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న లబ్ధిదారులందరికీ త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటమే కాకుండా, వారి కుటుంబాలకు కూడా కొంతమేర ఆర్థిక ఊరట కల్పిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమెరికా 50 శాతం సుంకాలు...
# నేడు పీఎంవోలో కీలక సమావేశం



ఢిల్లీ: భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) నేడు, ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది. "చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# నేను ఓయూకు ఎందుకు రావొద్దు.. ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి



అలాగే, గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం, ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. తెలంగాణలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా మొట్టమొదట ఉద్యమానికి పునాది పడేది ఉస్మానియా నుంచే. ఎంతో మంది గొప్ప వ్యక్తులను దేశానికి ఓయూ అందించింది. ఉస్మానియా నుంచే పీవీ ధిక్కార స్వరాన్ని వినిపించారు. ఓ జార్జిరెడ్డి, ఓ గద్దర్‌ను అందించిన గడ్డ ఈ ఉస్మానియా వర్సిటీ. మన యూనివర్సిటీలకు మన తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టుకున్నాం. సామాజిక న్యాయంతో వీసీలను నియమించాం.

మీటింగ్ పెట్టండి..

డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీలో మీటింగ్ పెట్టండి. నేను కూడా వస్తాను. విద్యార్థుల సమస్యలు తీర్చాలని అనుకుంటున్న నేను ఓయూకు ఎందుకు రావద్దు. మీ సమస్యలు ఏమున్నా చెప్పండి.. ఏమేం కావాలో చెప్పండి. మీ సమస్యలు తీరుస్తాను. మరోసారి ఓయూకు వస్తాను.. ఒక్క పోలీసును పెట్టకండి. అప్పటికప్పుడు మీకు జీవోలు ఇస్తాను. ఆరోజు ఒక్క పోలీసు కూడా క్యాంపస్‌లో ఉండడు. అప్పుడు విద్యార్థులు నిరసనలు తెలిపినా నేను ఏమీ అనను. విద్యార్థులు అడిగే ప్రతీ ప్రశ్నకు సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకు ఉంది. కొంత మంది రాజకీయ నాయకులకు అధికారం పోయిన కడుపు మంట ఉంటది. మీరు ఆశీర్వదిస్తేనే తెలంగాణకు ముఖ్యమంత్రిని అయ్యాను అని చెప్పుకొచ్చారు.

చట్ట సభలకు కోదండరాం..

తెలంగాణలో ఏనుగులు లేవు.. మృగాలు లేవు. ప్రొఫెసర్ కోదండరాంను 15 రోజుల్లో చట్ట సభకు పంపుతా. ఎవరు అడ్డం వస్తారో చూస్తా. ప్రొఫెసర్ ఎమ్మెల్సీగా ఉంటే వచ్చిన తప్పేంటి?. మీ ?కుటుంబానికే అన్ని పదవులు ఉండలా? అని ప్రశ్నించారు.

విద్యార్థులదే కీలక పాత్ర..

తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులే కీలక పాత్ర పోషించారు. మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి అమరుడై చైతన్యం అందించాడు. యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించారు. చైతన్యం అందించిన ఓయూను కాలగర్భంలో కలపాలని చూశారు. తెలంగాణ ఉద్యమానికి అండగా నిలబడిన ఉస్మానియా కళా విహీనంగా మారిన పరిస్థితి ఏర్పడింది. కుట్ర పూరితంగా ఓయూను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు. నేను వచ్చాక ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాను. యువ నాయకత్వం ఈ దేశానికి అవసరం. యువతే దేశానికి అతి పెద్ద సంపద. మనలో అసహనం పెరిగిపోయింది.. అశాంతి ఎక్కువైంది. చిన్న చిన్న కాలేజీల్లో కూడా విద్యార్థులు గంజాయి సేవిస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ యువతను పట్టి పీడిస్తున్నాయి. పేదలకు పంచేందుకు భూములు లేవు.. పేదల తలరాతను మార్చేది విద్య ఒక్కటే. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చ జరగాలి అని వ్యాఖ్యలు చేశారు.

# దేశంలో అత్యంత సంపన్న జిల్లాగా రంగారెడ్డి హైదరాబాద్



హైదరాబాద్: భారతదేశం మరికొద్ది కాలంలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగబోతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ వేగవంతమైన ప్రగతి వెనుక ప్రధాన కారణం, దేశంలోని కొన్ని జిల్లాలు ఆర్థిక వృద్ధికి కేంద్రములుగా మారడమేనని తాజా ఆర్థిక సర్వే 2024-25 వెల్లడించింది. ఈ నివేదికలో అత్యధిక తలసరి జిడిపి కలిగిన టాప్ 10 జిల్లాలను ప్రకటించారు.

నంబర్ 1 స్థానంలో రంగారెడ్డి జిల్లా

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా దేశంలో అత్యంత ధనిక జిల్లాగా నిలిచింది. ఇక్కడ తలసరి జిడిపి రూ. 11.46 లక్షలు. హైదరాబాద్ ఐటీ కారిడార్, ఔషధ పరిశ్రమలు, రియల్ ఎస్టేట్(%=ముశ్రీ వర్ఘ్వ%) అభివృద్ధి రంగారెడ్డిని ఆర్థిక శక్తిగా మలిచాయి. అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించే జిల్లాగా ఇది అవతరించింది.

రెండో స్థానంలో గురుగ్రామ్

హర్యానాలోని గురుగ్రామ్ రూ. 9.05 లక్షల తలసరి జిడిపితో రెండో స్థానంలో నిలిచింది. ఒకప్పుడు అగ్రస్థానంలో ఉన్న ఈ జిల్లా ఐటీ సేవలు, బహుళజాతి సంస్థలు, స్టార్టప్‌లకు ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది.

మూడో స్థానంలో బెంగళూరు అర్బన్

కర్ణాటకలోని బెంగళూరు రూ. 8.93 లక్షల తలసరి జిడిపితో మూడో స్థానంలో నిలిచింది. 'భారత సిలికాన్ వ్యాలీ'గా పేరుగాంచిన ఈ నగరం ఐటీ ఎగుమతులు, టెక్ స్టార్టప్‌లు, ప్రతిభావంతులైన శ్రామిక శక్తితో అభివృద్ధి చెందుతోంది.

నాలుగో స్థానంలో నోయిడా

ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధ నగర్ (నోయిడా) రూ. 8.48 లక్షల తలసరి జిడిపితో నాలుగో స్థానంలో ఉంది. ఇది తయారీ, రియల్ ఎస్టేట్, ఐటీ రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది.

ఐదో స్థానంలో సోలన్

హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్ జిల్లా రూ. 8.10 లక్షల తలసరి జిడిపితో ఐదో స్థానాన్ని పొందింది. ఫార్మాస్యూటికల్, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు ఈ జిల్లాకు ఆర్థిక బలం చేకూరుస్తున్నాయి.

ఆరవ స్థానంలో గోవా

ఉత్తర మరియు దక్షిణ గోవా జిల్లాలు రూ. 7.63 లక్షల తలసరి జిడిపితో కలిసి ఆరవ స్థానంలో నిలిచాయి. పర్యాటకం, హోటల్ రంగం గోవా ఆర్థిక వ్యవస్థకు కీలకం.

ఏడో స్థానంలో సిక్కిం

గ్యాంగ్‌టాక్, నామ్చి, మంగన్, గ్యాల్షింగ్ జిల్లాలు రూ. 7.46 లక్షల తలసరి జిడిపితో ఏడో స్థానాన్ని దక్కించుకున్నాయి. పర్యావరణ సంపద, స్థిరమైన పర్యాటకం ఈ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయి.

ఎనిమిదో స్థానంలో దక్షిణ కన్నడ

కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లా రూ. 6.69 లక్షల తలసరి జిడిపితో ఎనిమిదో స్థానంలో ఉంది. విద్య, సేవల రంగం, పోర్ట్ ఆధారిత వాణిజ్యం దీని ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారణాలు.

తొమ్మిదో స్థానంలో ముంబై

భారత ఆర్థిక రాజధాని ముంబై రూ. 6.57 లక్షల తలసరి జిడిపితో తొమ్మిదో స్థానంలో ఉంది. స్టాక్ మార్కెట్, కార్పొరేట్ ఆఫీసులు, బ్యాంకింగ్ సేవలు దీని ప్రధాన బలాలు.

పదో స్థానంలో అహ్మదాబాద్

గుజరాత్‌లోని అహ్మదాబాద్ జిల్లా రూ. 6.54 లక్షల తలసరి జిడిపితో పదో స్థానాన్నిదక్కించుకుంది. వస్త్రాలు, రసాయనాలు, ఆధునిక పరిశ్రమలు దీని అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

భారతదేశంలో అత్యధిక తలసరి జిడిపి కలిగిన జిల్లా ఏది?

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా రూ. 11.46 లక్షల తలసరి జిడిపితో అగ్రస్థానంలో ఉంది.

గురుగ్రామ్ ఏ స్థానంలో నిలిచింది?

గురుగ్రామ్ రూ. 9.05 లక్షల తలసరి జిడిపితో రెండో స్థానంలో నిలిచింది.

## అమెరికా అధిక సుంకాలపై
# స్పందించిన ఆర్బీఐ గవర్నర్

ఢిల్లీ: భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు సానుకూలంగా ముగుస్తాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా ధీమా వ్యక్తం చేశారు. అమెరికా విధిస్తున్న భారీ సుంకాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై స్వల్పంగానే ఉంటుందని ఆయన అంచనా వేశారు. సోమవారం ముంబైలో జరిగిన వార్షిక బ్యాంకింగ్ సదస్సు కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "సుంకాలపై చర్చలు ఫలవంతమవుతాయని, వాటి ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని మేము ఆశిస్తున్నాం" అని మల్హోత్రా తెలిపారు. ఆగస్టు 25న జరగాల్సిన ఆరో విడత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు వాయిదా పడిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశం వద్ద విదేశీ మారక నిల్వలు బలంగా ఉన్నాయని, ఎలాంటి అంతర్జాతీయ ఒడిదొడుకులనైనా తట్టుకునే స్థితిలో ఉన్నామని మల్హోత్రా స్పష్టం చేశారు. "మన వద్ద 695 బిలియన్ డాలర్ల ఫారెక్స్ నిల్వలు ఉన్నాయి. ఇవి 11 నెలల దిగుమతులకు సరిపోతాయి. స్వాతంత్ర్య సమరయోధులు మనకు 'స్వతంత్ర భారత్' ఇస్తే, మనం ఇప్పుడు 'సమృద్ధ భారత్' కోసం పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నవాటిని అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. క్రెడిట్‌ను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామని అన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంకులు ఒక తాటిపైకి వచ్చి పని చేయాలని అన్నారు. అప్పుడు దేశాభివృద్ధి ముందుకు వెళుతుందని అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధి లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుందని అన్నారు.

## మంత్రులను తొలగించే బిల్లును
# మోదీ తనకు కూడా వర్తింపజేసుకున్నారు: అమిత్ షా

ఢిల్లీ: జైలుకు వెళ్లిన మంత్రుల పదవుల తొలగింపునకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై వస్తున్న విమర్శలను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గట్టిగా తిప్పికొట్టారు. ఈ బిల్లు ప్రకారం, ప్రధాని నరేంద్ర మోదీ జైలుకు వెళ్లినా తన పదవిని కోల్పోవాల్సి ఉంటుందని, ఆయన తనకు తాను ఈ నిబంధనను వర్తింపజేసుకున్నారని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో పస లేదని ఆయన కొట్టిపారేశారు. గతవారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో ఒకటైన రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, 2025 ప్రకారం.. కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసులో ప్రధాని, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టయి 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే, 31వ రోజున వారు ఆటోమేటిక్‌గా తమ పదవులను కోల్పోతారు. అయితే, ఇది బీజేపీయేతర ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర అని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడిన అమిత్ షా, ప్రతిపక్షాల తీరుపై మండిపడ్డారు. "ఒక ముఖ్యమంత్రి గానీ, ప్రధాని గానీ జైలు నుంచి దేశాన్ని పాలించడం సాధ్యమేనా? ఇది మన ప్రజాస్వామ్య గౌరవానికి తగినదేనా? జైలునే సీఎం హౌస్, పీఎం హౌస్‌గా మార్చేసి.. అక్కడి నుంచే డీజీపీ, చీఫ్ సెక్రటరీలకు ఆదేశాలిస్తారా? ఒక వ్యక్తి లేకపోతే దేశ పాలన ఆగిపోతుందన్న వాదనను నా పార్టీ, నేను పూర్తిగా తిరస్కరిస్తున్నాం" అని ఆయన అన్నారు. గతంలో ఇందిరా గాంధీ తన పదవిని కాపాడుకోవడానికి 39వ రాజ్యాంగ సవరణ తెచ్చారని, కానీ ప్రధాని మోదీ మాత్రం తనకు కూడా వర్తించేలా చట్టం తీసుకొచ్చారని అమిత్ షా గుర్తుచేశారు. ఈ బిల్లు వల్ల పార్లమెంటులో గానీ, అసెంబ్లీలో గానీ ఎవరి మెజారిటీకి నష్టం వాటిల్లదని స్పష్టం చేశారు. "ఒక సభ్యుడు జైలుకు వెళ్తే, పార్టీకి చెందిన మరో సభ్యుడు ప్రభుత్వాన్ని నడుపుతారు. బెయిల్ వచ్చాక మళ్లీ ప్రమాణ స్వీకారం చేయొచ్చు. దీనికి అభ్యంతరం ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనీయకుండా ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడం సరికాదని, దీనిపై ఉభయ సభల సంయుక్త కమిటీలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

## స్వదేశీ ఉద్యమానికి యువతే నాయకత్వం
# వహించాలి: ప్రధాని మోదీ పిలుపు

ఢిల్లీ: దేశ స్వావలంబనకు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడమే కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇది వందేళ్ల నాటి పాత నినాదం కాదని, దేశ భవిష్యత్తును బలోపేతం చేసే ఆధునిక ప్రచారమని ఆయన స్పష్టం చేశారు. ఈ నూతన స్వదేశీ ఉద్యమానికి సమాజం, ముఖ్యంగా యువత నాయకత్వం వహించాలని ఆయన పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ ఫేజ్-2 కన్యా ఛాత్రాలయ (బాలికల వసతి గృహం) శంకుస్థాపన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివారం ఆయన వీడియో సందేశం ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ప్రతి దుకాణదారుడు తమ వద్ద "కేవలం స్వదేశీ ఉత్పత్తులు మాత్రమే అమ్ముతాం" అనే బోర్డును ప్రదర్శించాలని సూచించారు. కుటుంబాలు కూడా దేశీయంగా తయారైన వస్తువులనే కొనుగోలు చేయాలని కోరారు. మంచి ఉద్దేశంతో పవిత్రమైన లక్ష్యంతో సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తే దైవబలం కూడా తోడవుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని నొక్కిచెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న ఈ హాస్టల్‌లో 3,000 మంది బాలికలకు వసతి కల్పించనున్నామని, ఇది వారిని ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా చేస్తుందని తెలిపారు. వడోదర, సూరత్, రాజ్‌కోట్, మెహసానా వంటి నగరాల్లోనూ ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు బాలికా విద్య కోసం ప్రారంభించిన 'కన్యా శిక్షా రథ యాత్ర' వంటి కార్యక్రమాలు ఇప్పుడు 'బేటీ బచావో, బేటీ పఢావో' రూపంలో దేశవ్యాప్త ఉద్యమంగా మారాయని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక అవకాశాలు కల్పించేందుకు 'లఖ్‌పతి దీదీలు', 'డ్రోన్ దీదీ', 'బ్యాంక్ సఖి' వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని మోదీ తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా భారత నైపుణ్య మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోందని అన్నారు. సౌరశక్తి, రక్షణ, డ్రోన్ పరిశ్రమలతో పాటు స్టార్టప్‌ల రంగంలో దేశం రికార్డు స్థాయిలో పురోగమిస్తోందని చెప్పారు. ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతోనే ఈ నెలలో రూ.1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద నీరు

శ్రీశైలం: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి దగ్గరగా చేరుకుంది. గత కొన్ని రోజులుగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద వస్తోంది. ప్రస్తుత శ్రీశైలం జలాశయం నీటిమట్టం 884 అడుగులకు చేరుకుంది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం జలాశయంలో సుమారు 90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం సామర్థ్యం 215 టీఎంసీలు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి కూడా నీరు శ్రీశైలానికి చేరుకుంటోంది. తుంగభద్ర డ్యాం నిండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కొనసాగితే, రాబోయే రోజుల్లో జలాశయం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. దీంతో శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయొచ్చు. ఇది రైతులకు, తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి దగ్గరగా చేరుకుంది. గత కొన్ని రోజులుగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద వస్తోంది. ప్రస్తుత శ్రీశైలం జలాశయం నీటిమట్టం 884 అడుగులకు చేరుకుంది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం జలాశయంలో సుమారు 90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం సామర్థ్యం 215 టీఎంసీలు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నుంచి కూడా నీరు శ్రీశైలానికి చేరుకుంటోంది. తుంగభద్ర డ్యాం నిండడంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కొనసాగితే, రాబోయే రోజుల్లో జలాశయం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. దీంతో శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయొచ్చు. ఇది రైతులకు, తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది.

## 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ..
# సీఎం రేవంత్ సంచలన ప్రకటన

హైదరాబాద్: ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థినేని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన పలు భవనాలను ప్రారంభించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.



## నారాయణ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటు తో ఎంబిబిఎస్ లో అడుగుపెట్టిన బద్దెల హన్సి రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బ్రహ్మంగారిమఠం మండలం లోని వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ బద్దెల శ్యాంసుందర్ రెడ్డి రెండవ కుమార్తె హన్సి రెడ్డి ఆదివారం రోజు 2025 సంవత్సరం నీట్ పరీక్ష ఫలితాలలో మండలంలోని ఈ సంవత్సరం నారాయణ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటుతో ఎంబిబిఎస్ చదివెందుకు మొదటి అడుగు వేశారు. ఫ్రీ సీట్ రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి పదోన్నతులు పొంది,ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

## ఉచిత మినరల్ వాటర్ కు భూమి పూజ నిర్వహించిన ఆర్.టీ.సి రీజనల్ మేనేజర్ రజియా సుల్తాన



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల జిల్లా కేంద్రం లోని ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులతో ఆర్ టీ సి కార్మికులు, ఉద్యోగులు, ప్రయాణికుల సౌకర్యం కోసం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, ఆర్ టీ సి రీజనల్ మేనేజర్ రజియా సుల్తాన చెప్పారు.సోమవారం నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ ప్రాంగణంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులతో చేపట్టే మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ప్రయాణికులు, కార్మికులు, ఉద్యోగుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఎంపీ డాక్టర్ శబరి మంజూరు చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ మురళి నాయక్,సురేష్, టీడీపీ నాయకులు అజయ్, మనోజ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల అవగాహన సదస్సును విజయవంతంగా జరిపిన బాల అకాడమి సిల్వర్ ఓక్స్ పాఠశాల




నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్ ): పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో ఆగస్టు 25వ తేదీ సోమవారం మట్టి వినాయకుల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమము బాల అకాడమి పాఠశాలలో ఈనాడు మరియు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ సంస్థ నుండి విచ్చేసిన రామకృష్ణ అధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాఠశాల డైరెక్టర్ శ్రీ రవీంద్ర నాథ్,కరస్పాండెంట్ శ్రీ మతి మాధవీ లత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ సంస్థ అధికారి అయిన రామకృష్ణ చిన్నారులందరికి మట్టి వినా యకులను తయారు చేసి పంపిణి చేశారు.. మరియు ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ వల్ల కలిగే నష్టాలు మరియు అవి వాతవరణానికి కలిగించే నష్టాలని తెలిపి, మన ప్రకృతి, పర్యా వరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత. మనదే అని, బాల అకాడమి పాఠశాల గత 10 ఎం సంఎం రాలుగా మట్టి వినా యకులను పంపిణి చేస్తున్నది. అని ఇందుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన శాసన సభ్యులు....




ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్) : ఏలూరు జిల్లా స్థానిక చింతలపూడి లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి సిబ్బందితో మాట్లాడారు, అటెండన్స్ ఎలా మైంటైన్ చేస్తున్నారు? రికార్డ్స్ అన్ని ఫర్ఫెక్ట్ గా ఉన్నాయా? సుమారు వారం రోజుల్లో ఎన్ని కంప్లైంట్స్ మీరు దృష్టికి వస్తున్నాయి? అవి ఎలాంటి కంప్లైంట్స్? ఎప్పటికప్పుడు విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకుని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని శాసనసభ్యులు సూచించారు.

## అక్రమలకు గురవుతున్న జాతిపిత మహాత్మా గాంధీ మైదానం



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు పడమర వీధి గాంధీ మైదానం వద్ద ఎంతో చారిత్రాత్మకమైన స్థలమైన గాంధీ జ్ఞాన మందిరం దగ్గర కొంతమంది జనసేన పార్టీకార్యకర్తలుస్తూపం లోగోను నిర్మించారు జాతిపిత మహాత్మా గాంధీ చిహ్నంగాభావితరాల వారు గుర్తుండే విధంగా ఉన్న చిహ్నాన్ని కాపాడవలసినదిగా ఏలూరు జిల్లా కలెక్టర్ గారికి మరియు ఏలూరు జిల్లా ఎస్పీ గారికిమెమోరాండం సమర్పిస్తున్న ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఏలీజా దెందులూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆలపాటి నరసింహామూర్తి ఏలూరు జిల్లా జనరల్ సెక్రెటరీ గౌడ రంగబాబునగర కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ బ్లాక్ టు కాంగ్రెస్ అధ్యక్షులు లంక రామ్మోహన్ తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చొరవతో సత్య సాయి మంచినీటి పథకం కార్మికులకు ఉపశమనం




ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): బర్రింకలపాడు/పోలవరం పోలవరం నియోజకవర్గంలో పని చేస్తున్న సత్యసాయి మంచినీటి పథకం కార్మికుల సమస్యలపై ఇటీవలే జరిగిన డిఆర్సి సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గళం విప్పారు. కార్మికులు ఎదుర్కొంటున్న జీతాల బకాయిల సమస్యను మంత్రుల సమక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కావాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు స్పందించి, వచ్చే వారం రోజుల్లో దశలవారీగా కార్మికులకు జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "సత్యసాయి బాబా మంచినీటి పథకం కార్మికులు మన ప్రజలకు ప్రాణాధారమైన నీటిని సరఫరా చేస్తూ ముఖ్య భూమిక పోషిస్తున్నారు. అలాంటి కార్మికులు ఇబ్బందులు పడకుండా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. భవిష్యత్తులో కూడా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేను కట్టుబడి ఉంటాను" అన్నారు. స్థానిక ప్రజలు, సత్యసాయి మంచినీటి పథకం కార్మికులు ఎమ్మెల్యే చొరవను అభినందిస్తూ, "మా సమస్యలను మనవిగా తీసుకొని ప్రభుత్వానికి తెలియజేసిన ఎమ్మెల్యే పనితీరు అభినందనీయమైనది" అని హర్షం వ్యక్తం చేశారు.

# బాల్యవివాహ వ్యతిరేక ప్రచారోద్యమం వీధి నాట ప్రదర్శన



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయంన్యూస్ ): ఏలూరు జిల్లా చింతలపూడి మండలం లోని ప్రభుత్వ సుబ్బరాజు ఉన్నత వీధి నాటక ప్రదర్శన పాఠశాల నందు చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమం వీధి నాటక ప్రదర్శన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత నేటి సమాజంలో బాలబాలికలు సరదాల కోసం వారి వ్యక్తిగత సంతోషం కోసం సెల్ ఫోన్ కు అలవాటు పడి చెడు చేసినందుకు అలవాటు పడి తమ యొక్క జీవితాలను పాడు చేసుకుంటున్నారని తల్లిదండ్రుల చెప్పిన మాట వినకుండా గురువులు ఉపాధ్యాయులు



చెప్పినటువంటి మాటలను పట్టించుకోకపోవడం వల్ల బాలలు చిన్న వయసులో ఇబ్బందులకు గురి అవుతున్నారని అలా కాకుండా పిల్లలందరూ తల్లిదండ్రులు చెప్పిన మాట వింటూ ఉపాధ్యాయులు చెప్పిన మాట వింటూ మంచి విద్యను అభ్యసించి మీయొక్క లక్ష్యాలను నెరవేర్చుకుని ఉన్నత స్థాయిలో ఉంటూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. బాలికలు 18 సంవత్సరాలు నిండకుండా ఏ విధమైన బాల్యవివాహాన్ని చేసుకున్న ఎడల ప్రస్తుత బాల్య వివాహ చట్ట ప్రకారం చేసుకున్న వ్యక్తి పైన చట్టం 2012ను అనుసరించి లేదా బాల్య వివాహ నిరోధక చట్టాన్ని ఉపయోగించి తగు చర్యలు తీసుకుంటారని తాళి కట్టిన వ్యక్తికి జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయలు జరిమానా విదేస్తారని అందువల్ల ప్రతి ఒక్కరు ఈ విషయాల పైన అవగాహన పెంచుకొని ముఖ్యంగా తల్లిదండ్రులకు ఈ విషయాలను తెలియజేసి చిన్న వయసులో బాల్యవివాహాన్ని మేము చేసుకోము అని దృఢ సంకల్పంతో ఉండి మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అందిపుచ్చుకోవాలని మా యొక్క సలహాలు సూచనలు కోసం లేదా మీకు ఏ విధమైన సమస్యలు ఉన్న ఎడల 130 పోలీసు వారికి సమాచారం అందించి మా యొక్క సర్వీస్ను ఉపయోగించుకోవాలని పిల్లలకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సెక్టార్ సూపర్వైజర్ పి లీల కుమారి మాట్లాడుతూ మన ఏరియాలోని ఎవరికైనా 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు బాల్యవివాహాన్ని చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారికి గాని లేదా అంగన్వాడీ టీచర్స్ కానీ లేదా 100 పోలీసు వారికి గాని సమాచారాన్ని అందించి బాల్యవివాహాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ముఖ్యంగా బాలలు ప్రేమ పేరుతో మోసపోయి తర్వాత మరల తల్లిదండ్రుల వద్దకు వచ్చి ఇబ్బందులకు గురి అవుతున్నారని పిల్లలు మంచి ఆలోచన చేసి ఏ విధమైన చెడువేసినలకు అలవాటు కాకుండా ప్రేమ పేరుకు మోసపోకుండా ఉంటూ అవగాహన పెంచుకొని ఎక్కడైనా బాలికల పైన వేధింపులు జరిగితే బాల్య వివాహ నిరోధక అధికారులకు గాని పోలీస్ వారికి గాని సమాచారాన్ని అందించాలని తెలియజేశారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేస్తున్నట్టు తెలిస్తే వెంటనే బాల్యవివాహ నిరోధక అధికారులకు తెలియజేయాలని సూచించారు. అమ్మాయిలు టీచర్స్, స్కూల్ యాజమాన్యం, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు బాలలకు అవగాహన కల్పించాలని, బాలల విద్య మరియు భద్రత కోసం అందరు పాటుపడాలని, బాలల ఆలోచనలకు, అభిప్రాయాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ ఝూన్సీ రాణి మాట్లాడుతూ నేడు సమాజంలో బాలికలపై అనేక రకాల వివక్షలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహం చేయుట చట్టరీత్యా నేరం ఎవరైనా గ్రామాలలో బాల్య వివాహం చేయాలని చూస్తే వెంటనే గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శికి, గ్రామ సెక్రెటరీకి మరియు రెవిన్యూ ఆఫీసర్ కి తెలియజేయాలని అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, టోల్ ఫ్రీ నెంబర్ 112 కి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ రవిబాబు , గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి డి రాణి పద్మ ఎస్.కె హుస్సేన్ భాయ్ అంగన్వాడీ టీచర్స్ బి చిన్న లక్ష్మి డి ఝూన్సీ కె మేరీ సమ్మ స్కూల్ టీచర్స్ బి రామలక్ష్మి ఎం తిరుపతిరావు ఆశ వర్కర్ మరియు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### డి.ఎస్సి ద్వార నియామకం చేయనున్న ఉపాధ్యాయులు పోస్టులు

## ముందుగా కుక్కునూరు, వేలేరుపాడు మండలంలో భర్తీ చెయ్యాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యకిరణ్ డిమాండ్



పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్): డి.ఎస్సి ద్వార నియామకం చేయనున్న ఉపాధ్యాయులు పోస్టులు ముందుగా కుక్కునూరు, వేలేరుపాడు మండలంలో భర్తీ చెయ్యాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం నాడు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు పోస్టులు నియామకం గురించి పిజిఆర్ఎస్ లో కలెక్టర్ వెట్రి సెల్వికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ జూన్,జూలై లో నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ సందర్భంగా ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలోని కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో టీచర్స్ కొరత ఏర్పడటంతో విద్యార్థిని, విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరిగింది అని కుక్కునూరు మండలంలో మొత్తం 46 పాఠశాలలు ఉన్నాయి. మండలానికి కేటాయించిన పోస్టులు 141 కానీ ప్రస్తుతం మండలంలో ఉన్న ఉపాధ్యాయుల 46 మంది ఉన్నారు. ఇంకా 95 మంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వేలేరుపాడు మండలంలో మొత్తం 43 పాఠశాలలు ఉన్నాయి. మండలానికి కేటాయించిన పోస్టులు 95 కానీ ప్రస్తుతం మండలంలో ఉన్న ఉపాధ్యాయుల 43 మంది ఉన్నారు. ఇంకా 44 మంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక్కొక్క స్కూల్ లో సుమారు 100 నుండి 125 మంది విద్యార్థిని, విద్యార్థులున్నారు. ఈ పాఠశాలలో ఉన్న టీచర్ కేవలం ఆ పిల్లలను సర్దిచూసుకోవడానికే సమయం సరిపోతుంది తప్ప పాఠ్యాంశాలు చెప్పడానికి తగిన సమయం సరిపోక ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తద్వారా షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు విద్య అందించడంలో తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. గిరిజన పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. ఉపాధ్యాయుల బదిలీ కౌన్సిలింగ్ సందర్భంగా ఈ పరిస్థితిని అధికారులు ముందుగా అంచనా వేయకపోవడం బాధాకరం. కుక్కునూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎంఈఓ బాబూరావు గారు ఇంత జరుగుతున్న మండలంలో ఉన్న స్కూల్స్ ను సందర్శించడం కానీ, సమస్యకు పరిస్కారం చూపకపోవడం లో విఫలం అవుతున్నారని కుక్కునూరు మండలంలో ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చెయ్యాలని జూలై 16,17వ తేదీల్లో రెండు రోజులు పాటు అఖిలపక్షం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఆ దీక్షలకు జిల్లా విద్యాధికారి ఏ.ఎం.ఓ శ్రీను ని దీక్ష శిబిరానికి పంపించి ఫోన్లో మాట్లాడుతూ నాలుగు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని చెప్పారు. కానీ నేటికీ భర్తీ జరగలేదు. నాలుగు రోజుల్లో టీచర్ల పోస్టులు భర్తీ చేస్తా అని నేటికి పరిష్కారం చెయ్యలేదు. ఇప్పటికే విద్య సంవత్సరం ప్రారంభం అయ్యి మూడు నెలలు కావొస్తుంది. కావున తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి డి.ఎస్సి ద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేయాలని సూర్యకిరణ్ డిమాండ్ చేశారు.

## పార్టీ కార్యకర్త షేక్ సద్దాంను పరామర్శించి రూ. 20,000 ఆర్థిక సహాయం చేసిన ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు టౌన్ కరెంటు ఆఫీస్ కాలనీకి చెందిన పార్టీ కార్యకర్త షేక్ సద్దాం కొంత కాలంగా పక్షవాతం, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన విషయం తెలుసుకొని ఈరోజు అతనిని పరామర్శించి రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. అనంతరం వారి కుటుంబ సభ్యులను అడిగి చికిత్సకు సంబందించి వివరాలు అడిగి తెలుసుకొని అండగా ఉంటానని భరోసా కల్పించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షమించారు. ఈ కార్యక్రమంలో చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, యాదల సాయి కిరణ్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి,షేక్ చాంద్ బాష,షేక్ నాయబ్ రసూల్,ఇర్రి కృష్ణారెడ్డి,చెనికల శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు, షేక్ కాలేషా, 80 నాయబ్ రసూల్,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలు రెడ్డి, మర్రి రాజు, రాచకొండ మహేంద్ర, షేక్ నాగూర్ బాష, పోలేపల్లి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని ఆశ్రయించిన డాక్టర్ దేవరాజు

### కోర్టులో ఉండగా ఇల్లీగల్ ట్రేస్ పాస్ చేసిన బుర్ల వెంకటరావు



బాపట్ల, (శుభోదయం న్యూస్): 'బాపట్ల ఎస్పీ ఆఫీసు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు బుర్ల వెంకట్రావు నుండి తనకి ఆపద ఉందని మరియు కోర్టులో వివాదం ఉండగా బలవంతంగా ఆక్యుపై చేశాడని ఫిర్యాదు చేసిన డాక్టర్ తాడివలస దేవరాజు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ 2025 ఆగస్టు 22 తేదిన శుక్రవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో బుర్ల వెంకటరావు అతని బంధువులు, అనుచరులు హాస్పిటల్ పై దాడికి దిగ్గారు.అక్కడే ఉన్న మా అన్నయ్య సురేష్ నాకు ఫోన్ చేశాడు. హాస్పిటల్ దగ్గర పెద్ద గొడవ జరుగుతుంది. బుర్ల వెంకట్రావు తన ప్రైవేట్ సైన్యం సుమారుగా 40 మంది తో వచ్చి హాస్పటల్ భవనం పై ఉన్న ఖరీదైన నేమ్ బోర్డులు, ఫ్లెక్సీలు అన్ని చింపివేశారు. అంతే కాకుండా దాడి దృశ్యాలు రికార్డు కాకుండా సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. నైట్ డ్యూటీ లో ఉన్న హాస్పిటల్ సిబ్బంది సుదీర్ వీడియో తీస్తుండగా అడ్డుకున్నారు.దాడిలో ముఖ్యంగా భవన యజమాని బుర్ల వెంకట్రావు,అతని బంధువులు బోయిన శ్రీను,గవిని అశోక్ ,పమిడి భాస్కరరావు, బుర్ల మురళి, బుర్ల సుబ్బారావు, వెంకట్రావుతో పాటు మరి కొంత మంది ప్రవేట్ సైన్యర్ తీవంం జూఖుం౦% చేసి హాస్పిటల్ లోపలికి వచ్చి హాస్పిటల్ లో ఉన్న అధునాతనమైన వైద్య పరికరాలు ధ్వంసం చేశారు. అంతేకాకుండా హాస్పటల్ హల్ చల్ చేసి తప్పుడు కేసులో బనాయించడానికి మాదకద్రవ్య లు, మరణాయుధలు దాచినట్లు నాకు అనుమానం కలుగుతుంది.నేను హాస్పిటల్ కు వచ్చి, వివాదం కోర్టులో ఉండగా ఇదేంటి అని అడగ్గా ఇది నా బిల్డింగు నా ఇష్టం అని సమాధానం సీరియస్ గా కోర్టులో నువ్వు చూసుకో నేను ఇక్కడ చూసుకుంటాను, నీ అంతు చూస్తానని , నిన్ను భూమి పై తిరగకుండా చంపేస్తానని వెంకట రావు నన్ను బెదిరించాడు. హాస్పిటల్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం హాస్పటల్ సిబ్బంది గాని డాక్టర్ ను కానీ ఏటువంటి ఇబ్బందికి గురి చేయరాదు. ఇంటెన్షన్ గా మమ్మల్ని హాస్పిటల్లోనికి వెళ్లకుండా క్రిమినల్ ఇంటెక్షనల్ తో ముందుగానే ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని వారి అండతో వివాదం కోర్టులో పెండింగ్లో ఉండగా బలవంతంగా హాస్పిటల్ భవాన్నికి తాళం వేసి స్వాధీనం చేసుకున్నారు. ఉదయం నుంచి తమ వద్ద వైద్య సేవలు పొందుతున్న రోగులు మందులు కోసం, వైద్య సేవలు కోసం భవనం ముందు పడిగాపులు గాస్తున్నారు. తెల్లవారుజామున బుర్ల వెంకటరావు ప్రవేట్ సైన్యం హాస్పటల్ నాలుగో ఫ్లోర్ మూడో ఫ్లోర్, రెండో ఫ్లోర్లో కూడా తిరుగుతూ ఉన్నారు. హాస్పటల్ నందు మరణ ఆయుధాలు మరియు మత్తుమందులు పెట్టారు అని నాకు అనుమానంగా ఉన్నది. ఎందుకంటే నాపై తప్పుడు కేసులు పెట్టడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నాడు. కావున బుర్ల వెంకటరావు, అతని బంధువులు, అనుచరులు, ప్రైవేట్ సై న్యం నాపై ఏ క్షణమైన దాడి చేసే అవకాశం ఉంది.కనుక నా యందు ఉంచి నాకు, నా కుటుంబ సభ్యులకు ప్రాణ రక్షణ కల్పించి,హాస్పిటల్ తాళాలు తీయించవలసినదిగా కోరుచున్నాను అని తెలిపేరు.

## అధికారుల ఆదేశాలతో డోన్ నుండి పందుల తరలింపు




నంద్యాల ప్రతినిధి - సుధాకర్ (శుభోదయం న్యూస్): డోన్ పట్టణ ప్రజలకు ఉదయం నుండి రాత్రి పడుకునే వరకు నిత్యం సమస్యగా మారిన పందుల బెడదను డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్,సిఐ ఇంతియాజ్ భాష లు ప్రత్యేక చొరవ తీసుకొని పందుల పెంపకం యజమానులతో మాట్లాడి డోన్ పట్టణంలో ఎక్కడ పందులు ఉండకుండా ఊరి చివరన దంపు ఏర్పాటు చేసుకొని ఉండేలా చూసుకోవాలని తెలపడంతో సోమవారం పట్టణంలో ఉన్న పందులను పందుల పెంపకం దారులు పట్టుకొని ఊరి చివర ఏర్పాటు చేసుకున్న దంపూకు తరలించారు. పందుల యజమాని నరసింహ మాట్లాడుతూ అధికారుల ఆదేశల మేరకు గత మూడు రోజులుగా డోన్ పట్టణంలో ఉన్న పందులను పట్టుకొని దంపుకు తరలించడం జరిగిందని ఇంకా అక్కడక్కడ మిగిలిన పందులను పట్టుకొని పూర్తిగా పట్టణంలో పందులు లేకుండా చూస్తామని ప్రభుత్వం పందులను ఉంచుకోవడానికి ఊరి చివరనా ఇచ్చిన స్థలంలో దంపును ఏర్పాటు చేసుకున్నామని కానీ అక్కడ మాకు వసతులు లేవని అధికారులు స్పందించి అక్కడ నీటి బోరు పలు సదుపాయాలు కల్పిస్తే మాకు ప్రభుత్వం ఆసరాగా నిలిచినట్లు ఉంటుందని వారు తెలిపారు.

## కలెక్టరేట్ ముందు రైతులు ధర్నా




ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలి. సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలి.. పరిహారం పెంచాలి. కలెక్టరేట్ ముందు రైతులు ధర్నా.. జిల్లా కలెక్టర్ వినతిపత్రం.. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని, సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని, పరిహారం పెంచి ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి వినతి పత్రం అందజేశారు. గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం అధికారుల బృందం పర్యటన చేసి రైతుల సమస్యలపై నివేదిక ఎందుకు ఇవ్వలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపటిలోగా గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాంతాలలో అధికారులు పర్యటన చేసేలా షెడ్యూల్ రూపొందించాలని ఆదేశించారు. అనంతరం జరిగిన ధర్నానుద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 4న జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను హైవే అథారిటీ అధికారులు, భూసేకరణ అధికారులు తుంగలో తొక్కడం దారుణమని విమర్శించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కు సర్వీస్ రోడ్లు లేకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక, పంటలు తెచ్చుకునే అవకాశం లేక నానా తంటాలు పడుతున్నారని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్లను తారు రోడ్లుగా నిర్మాణం చేయాలని కోరారు. భూసేకరణలో అతి తక్కువ పరిహారం ఇవ్వడం వలన రైతులు నష్టపోయారని ఆర్బిట్రేషన్ల ద్వారా తగు న్యాయం చేయాలన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన నష్టపోతున్న రైతులను అన్ని విధాల ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 2న జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే దిగ్బంధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం జరుగుతుందని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వందనపు సాయిబాబా, గోలి నర్సిరెడ్డి, కె. పిచ్చి రెడ్డి,జి. లక్ష్మీరెడ్డి,ఇర్ల శ్రీనివాసరెడ్డి, డి. సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
జనరల్ న్యూస్
మంగళవారం - 26 - ఆగస్ట్ - 2025

## డక్కిలి లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం



వెంకటగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ విసి సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో మండల తహసీల్దార్ యం. శ్రీనివాసులు ఎంపీడీవో ఆఫీస్ నందు స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ డక్కిలి మండల అధ్యక్షులు పొలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ యం. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఇవాళ్టి నుంచి నాలుగు విడతల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా రేషన్ షాపుల వద్దే స్మార్ట్ రేషన్ కార్డులను ఉచితంగా అందించనున్నామని తెలియజేసారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని.స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రభుత్వం రాజముద్ర, కుటుంబసభ్యుల వివరాలు, క్యూఆర్‌కోడ్ ఉంటాయని తెలియజేసారు. అలాగే స్మార్ట్ రేషన్ కార్డుల జారీ, పంపిణీ, ఇంకా ఏవైనా విషయాల్లో సమస్య ఉంటే టోల్‌ఫ్రీ నంబరు 1967ను సంప్రదించాలని తహసీల్దార్ యం. శ్రీనివాసులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోనుగొడుగు రాజశేఖర్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి లింగసముద్రం సొసైటీ అధ్యక్షులు రంగినేని రాజా నాయుడుపాలెం డీలర్ సంపత్ ప్రసాద్ రెవిన్యూ అధికారులు , సచివాలయ సిబ్బంది , రేషన్ డీలర్స్ మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించలేని విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి : ఎస్ఎఫ్ఐ



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని సోమవారం ఎస్ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎద్దు రాహుల్ వీరపోగు రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈరోజు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం గా జరిగింది. ప్రధానంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐగా కడప జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోహన్, జెర్మియా, చారి,నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అఖిలేష్, మండలనాయకులు రోహిత్,హర్ష, గిరి,సాగర్, లోకేష్, యశ్వంత్, డిగ్రీ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## జానపాడు రోడ్డు రైల్వే గేటు వద్ద ఇద్దరు మృతి



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పిడుగురాళ్ల పట్టణం జానపాడు రోడ్డు రైల్వే గేటు వద్ద రైలు పట్టాలపై మృతి చెందిన ఇరువురు వ్యక్తులను రైల్వే పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన రాత్రి 10 :50 నిమిషాలలోపు జరిగి ఉంటుందని భావిస్తున్నారు, మృతులు షేక్ షరీఫ్ 22 సంవత్సరాలు,గరిక పూడి ఏసు దాసు (36) (మాల) తండ్రి మరియ దాసు,ఏసు దాసుకు భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.మృతులు గాంధీనగర్ పిడుగురాళ్ల కు చెందిన వ్యక్తులు గా నడికుడి రైల్వే ఎస్సై రమేష్ బాబు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు సంఘటన గురించి ఎంక్వయిరీ చేస్తున్నామని రైల్వే పోలీసులు మీడియాకు తెలియజేశారు. మృతులలో ఏసుదాస్ తండ్రి మీడియాతో మాట్లాడుతూ తమ కుమారుడు పట్నంలో తాపీ పనిచేసుకుంటూ, మీడియా రంగంలో పనిచేస్తున్నారని, ఈ క్రమంలో పట్నంలో వడ్డెర కులానికి చెందిన వ్యక్తులతో ఘర్షణ జరిగిందని,తమ కుమారుడు దాసు ,షేక్ షరీప్ ను అత్యంత దారుణంగా చంపి రైల్వే ట్రాక్ పై పడవేశారని ఆరోపించారు.ఈ హత్యలు పాల్గొన్న వ్యక్తులపై న్యాయబద్ధంగా విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోని తగిన శిక్ష విధించాలని మీడియా ముఖంగా రైల్వే పోలీసులను, స్థానిక పోలీసులను వేడుకున్నారు.

## బిట్రగుంటకు త్వరలోనే మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్:



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: రైల్వేపరంగా బిట్రగుంటలోఉన్న సువిశాల రైల్వేభూములను వినియోగంలోనికి తెస్తూ,10వేలమందికిఉపాదికలిగేలా మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుచేసేందుకుఏర్పాట్లు జరుగుతున్నాయని, రైల్వేతో పాటువ్యవసాయరంగంలో బోగోలుమండలానికి ఒకప్రత్యేక స్థానంఉందని, మండలంలోని రైతులకుఎప్పుడు ఏఅవసరం వచ్చినాఅండగాఉంటానని కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అన్నాడు.సోమవారం చెంచలక్ష్మీపురంలోని నాగులవరంసహకారవ్యవసాయ పరపతిసంఘం చైర్మన్ గాఎంపికైన చిలకపాటివెంకటేశ్వర్లు, డైరెక్టర్లు మాధవరావు, భాస్కర్ ప్రమాణ స్వీకారంమహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఇప్పటికే రైతులకుమేలుచేసేందుకు రెండవ కారుకునీరుఅందించడంతోపాటు, యూరియాకొరతలేకుండా అధికారులతో మాట్లాడి అవసరమైన మేరసరఫరా చేసేందుకు కృషిచేస్తున్నామని రైతులెవ్వరు బ్లాక్ మార్కెట్లో యూరియాకొనుగోలు చేయవద్దన్నాడు. పై కార్యక్రమంలోతెలుగుదేశంపార్టీమండలకన్వీనర్ మాలెపాటినాగేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, సోమశిలప్రాజెక్టు కమిటీ మాజీచైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, మాజీ ఎంపీపీ సీపీఎంనాయకుడు పులిగండ్ల శ్రీరాములు, బిజెపికావలిపట్టణఅధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి, జనసేనకూటమి నాయకులు, తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ లో స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రాం



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలుమండలం కడనూతలలోని రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం స్టూడెంట్స్ ఓరెంటేషన్ ప్రోగ్రాంను మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థిని విద్యార్థులతో ఘనంగానిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ప్రముఖసాఫ్ట్వేర్ ఫుల్ స్టాగ్ డెవలపర్ అయిన పి సాయి ధీరజ్ మరియు అడ్వకేట్ సాయి ప్రసాద్ లుపాల్గొని ఇంజనీరింగ్ విద్యయొక్క ప్రాముఖ్యత, విద్యార్థులుఇంజనీరింగ్ విద్యలో పాటించాల్సిన నియమ నిబంధనలు తదితరవిషయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారని తెలిపారు. పై కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి, హెచ్ అండ్ ఎస్ అధిపతి డాక్టర్ కే .లక్ష్మి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామం మొత్తం చీకటిమయం

### పట్టించుకోని అధికారులు



నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, ఆగస్ట్ 25 (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని పలు వీధులు నిన్న రాత్రి చీకటిలో చీకటిలో మునిగిపోయాయి. గత కొద్దిరోజులుగా రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు.గ్రామంలోని ప్రధాన వీధుల్లో విద్యుత్ దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళ రాకపోకలు చాలా కష్టంగా మారాయి.విద్యార్థులు చదువుకోలేని స్థితి,వృద్ధులు ఇబ్బందులు పడ్డ పరిస్థితి,మహిళలు రాత్రివేళ బయటకు రావడానికి భయపడుతున్న వాతావరణం నెలకొంటుంది. స్థానిక బస్టాండ్ కూడలిలో రాత్రివేళ ఇతర ప్రదేశాలకు వెళ్ళినవారు బస్సులు దిగి తమ ఇళ్లకు చేరుకోవాలంటే చీకటిలో ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు.స్థానిక గ్రామస్తులు విద్యుత్ శాఖకు పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలియజేశారు.మేము ప్రతి రోజు ఫిర్యాదులు చేస్తున్నాం కానీ అధికారులు సడలిపోతున్నారని వాపోతున్నారు.రాత్రివేళ గ్రామం మొత్తం చీకటిగా ఉండటంతో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వాపోతున్నారు. అంతేకాకుండా రాత్రి సమయంలో వీధి దీపాలు లేక వీధులు మొత్తం చీకటిగా ఉండటంతో రోడ్లపైకి విషపురుగులు సైతం రాకపోలేదని మండల ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే చర్యలు తీసుకుని వీధి దీపాలను మరమ్మతు చేయాలని, చీకటిని తొలిగించాలని కోరుతున్నారు.

## ఘనంగా కృష్ణాజిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపికలు




కృష్ణా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్, ఆగస్ట్ 25 ( శుభోదయం న్యూస్) : వీర్లపాడు మండలం పొన్నవరంలోని ఏకత్వ పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం ఘనంగా కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అండర్ 17 బాల బాలికల జట్ల ఎంపికలు నిర్వహించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్ గోగులమూడి తెలిపారు. ఈ ఎంపికలకు ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు వెస్ట్ గోదావరి జిల్లాలోని భీమవరంలో గల వెస్ట్ బెర్రీస్ పాఠశాలలో ఆగస్టు 29, 30 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ముందుగా ఈ ఎంపికలను కృష్ణాజిల్లా డిఎస్పి పుప్పాల మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రామాణాలతో కూడిన విద్యను క్రీడా సదుపాయాలను అందిస్తున్న పాఠశాల మేనేజ్మెంట్ ని ఎంతగానో అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటపాటలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. చదువుని, క్రీడలను, సాంస్కృతిక కళలను సమతుల్యంగా పాటిస్తూ అన్ని రంగాలలో ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ అమరనేని మనోజ్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తొట్టంబేడులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### బొజ్జల బృందమ్మ, మునిరాజు నాయుడు



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): మండలంలోని చియ్యవరం పంచాయతీలో ఉన్న చేమూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి నూతనంగా సిమెంట్ రోడ్లు 20 లక్షలు గ్రాంటు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. పంచాయతీలో అన్ని సౌకర్యాలు గ్రామాల్లోని ప్రజలకు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రెవెన్యూ అధికారులు సుజాత,ముని కుమారి పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నాగమల్లి దుర్గాప్రసాద్



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో కూటమి ప్రభుతం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఇచ్చిన మాట తప్పదని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని టీడీపీ యువనాయకుడు, మాజీ కౌన్సిలర నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం 22వ వార్డు పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఆయన స్మార్ట్‌రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని కూటమి ప్రభుత్వంతుచాతప్పకుండా నెరవేరుస్తోందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డీఎస్సీ, రైతులకు పెట్టుబడి సాయం తదితర వాటిని అందజేసిందన్నారు. ఇక స్మార్ట్ రేషన్‌కార్డును గుర్తింపుకార్డుగా కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిపి మండల్ విగ్రహాన్ని బాపట్లలో ఏర్పాటు చేయాలి

### సమాజ వాది పార్టీ అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు



(శుభోదయంన్యూస్) ఆగస్టు 25 బాపట్ల: బిందెశ్వర ప్రసాద్ మండల్ బీపీ మండల్ జయంతి సందర్భముగా సోమవారం నాడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయంలో వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఆధునిక ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ గారి విగ్రహాన్ని బాపట్లలో నిర్మించడానికి అవసరమైన అనుమతి గురించి స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు గారిని త్వరలో బీపీ మండల్ విగ్రహ నిర్మాణ కమిటీ కలిసి విజ్ఞాపన పత్రం అందజేయడం జరుగుతుంది అని తెలియజేశారు బిపి మండల్ గారి విగ్రహ ఏర్పాటుకు కావాల్సిన సహాయ సహకారాలు అందించవలసిందిగా స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు గారికి విజ్ఞప్తి చేయడమైనది ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు కాండ్రు శరత్ కుమార్ బోయిన సూరిబాబు ఫణి పాల్గొన్నారు.

## క్షవర వృత్తి విలువలను మంట కలుపుతున్న కార్పొరేట్ స్పా సెంటర్స్

### నాయీబ్రాహ్మణ జేఏసీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



(శుభోదయం న్యూస్) ఆగస్టు 25 బాపట్ల జిల్లా: కార్పొరేట్ సంస్థలు సెలూన్లు స్పా సెంటర్స్ ప్రారంభించి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు వ్యభిచారం నిర్వహిస్తూ అక్రమంగా తుపాకులు విక్రయిస్తూ క్షుర వృత్తికి ఉన్న విలువలను మంట కలుపుతున్నారని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు మంగమూరు రోడ్డు వద్ద కార్పొరేట్ శక్తులు ఇతరులు స్పా సెంటరునిర్వహిస్తూ ఆగస్టు 23 రాత్రి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్న ముగ్గురు యువతులను ఇద్దరు యువకులను ఒంగోలు పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసారని నరసింహారావు అన్నారు విజయవాడ నగరంలో ఇదేవిధంగా స్పా సెంటర్లు ప్రారంభించి చట్ట వ్యతిరేకంగా వ్యభిచారం నిర్వహించిన సంఘటనల్లో నాయీబ్రాహ్మణ వృత్తి దారుల మనో భావాలను దెబ్బతీసిన పరిస్థితి ఉందని సెలూన్స్ ముసుగులో ఇతర రాష్ట్రాల నుంచి వృత్తికి సంబంధం లేని వ్యక్తులు హైదరాబాదు ప్రాంతాలకు వచ్చి తుపాకుల దందా యు పి యువకులు నిర్వహించటం దుర్మార్గమని ఇతర రాష్ట్రాలలో అక్రమంగా తుపాకులు తయారు చేసే వారితో సంబంధాలు పెట్టుకుని లైసెన్సు లేకుండా తుపాకులను సెలూన్ లో భద్రపరిచి అక్రమంగా అమ్ముతూ హైదరాబాద్ ఎల్బీనగర్ పోలీసులకు పట్టుపడ్డారు 5 కంట్రీమేడ్ 18 రౌండ్లు బుల్లెట్లు, మొబైల్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన నాయీ బ్రాహ్మణ ల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసినట్లుయిందని అన్నారు నాయీబ్రాహ్మణులు వృత్తి ని నమ్ముకుని జీవిస్తున్న వారి పొట్టలు కోరుతున్న కార్పొరేట్ శక్తులకు ఇతరులకు చెక్ పెట్టాల్సిఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి అనాదిగా క్షవరవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నాయీబ్రాహ్మణ వృత్తి దారులకు వృత్తిపై పేటెంట్ హక్కు కల్పించాల్సిన అవసరము ఆవశ్యకత ఎంతో ఉందని తాటికొండ నరసింహారావు ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పట్టని మున్సిపల్ అధికారులు



(శుభోదయం న్యూస్) ఆగస్టు 25 బాపట్ల పట్టణం : బాపట్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రోడ్లపై ప్రయాణం చేయాల్సిన దుస్థితి దాపరించింది మున్సిపల్ అధికారులు వల్లన పట్టణంలో వీధి కుక్కలు ఆవుల సమస్య రోజురోజుకూ పెరిగిపోతుంది ఎక్కడపడితే అక్కడ రహదారుల వెంబడి రోడ్ల మధ్యలో తిష్ట వేస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాత్రి వేళ ప్రయాణికులు రోడ్లపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది వీటి వల్ల కొన్ని సార్లు ట్రాఫిక్?కు అంతరాయం కలుగుతుందంటే అతిశయోక్తి కాదు అలాగే నిత్యం ఏదో ఒక వీధిలో ఎవరో ఒకరు కుక్క కాటుకు గురవుతూనే ఉన్నారు. పిల్లలు పెద్దలు ఆడ మగ అని తేడా లేకుండా కనిపించిన వారిని కనిపించిన చోట వీధి కుక్కలు వెంటాడుతూనే ఉన్నాయి కరుస్తూనే ఉన్నాయి. బాధితులు ఆసుపత్రులకు క్యూ కడుతున్న ఘటనలు నిత్యకృత్యంగా మారాయి ఇక ఆవులు విషయానికొస్తే ఇటీవల విజయలక్ష్మీపురం సమీపంలో ఆవును తప్పించబోయి ఓ మహిళ ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడిపోయింది దీంతో ఆమె స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అలగే గతంలో జి బి స రోడ్డులో ఓ ద్విచక్ర వాహనదారుడు ఎద్దును ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజల యొక్క ప్రాణాలు కాపాడాలని పుర ప్రజలు కోరుకుంటున్నారు.

## అక్రమ నిల్వ ఉంచిన ఎరువుల గుడంపై అధికారులు మెరుపు దాడి



ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా... లింగపాలెం మండలంలో,యూరియా మరియు ఎరువులు ఆక్రమణల నిలవలపై మరియు యూరియా ఎటువంటి బిల్లు లేకుండా రవాణా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొనబడును మరియు క్రిమినల్ కేసులు కూడా పెట్టబడును ఈరోజు ధర్మాజీ గూడెం విలేజ్ లో ఎరువుల షాపులపై జాయింట్ యాక్షన్ కమిటీ జేడీ ఎస్.కె హబ్బేబ్ భాష మరియు ఏడి వై సుబ్బారావు రావు మరియు లింగపాలెం ఏవో ప్రదీప్ కుమార్ ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న పలువురు అధికారులు ఈ దాడిలో పాల్గొన్నారు.

## నూతన షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్




పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ కనిగిరి రోడ్డు నందుగల నూతన బీరువాల షాపును ప్రారంభోత్సవ కార్యక్రమంలో పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చెనికల శ్రీనివాసరావు, కారం శెట్టి వెంకటస్వామి, పరమేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## మెంట ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ ముక్కు కవిత జన్మదిన వేడుకలు



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): గౌరవ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సతీమణి డాక్టర్ ముక్కు కవిత జన్మదినోత్సవం సందర్భంగా పామూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు సతీమణి మెంటా నాగేశ్వరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి, పలువురు పేదలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సయ్యద్ అమీర్ బాబు, ఎన్ నాగేంద్ర చారి, పందిటి హరీష్, షేక్ గౌస్ బాషా, జీవి అరవింద రెడ్డి, కోటిరెడ్డి, బండ్ల నారాయణ, నర్సింగ్ సాంబయ్య, మన్నం రమణయ్య, కావేరి రసూల్, మద్దిశెట్టి రమాదేవి, ఖాదర్ భాష, సోమిశెట్టి శ్రీనివాసులు, పలువురు టిడిపి నాయకులు మహిళా నేతలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు అండగా శాసనసభ
# మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



బాపట్ల జిల్లా, టుడే జర్నలిస్ట్ ప్రతినిధి: రాష్ట్రంలో ఇటీవల తొలగించబడిన వికలాంగ పెన్షన్లను తిరిగి మళ్లీ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వికలాంగులు చేపట్టిన నిరసన దీక్ష కు బాపట్లలో మాజీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మద్దతు తెలిపి అండగా నిలబడ్డారు. టిడిపి ప్రభుత్వం బాపట్ల నియోజకవర్గం లో పెన్షన్లు తొలగింపు మరియు వికలాంగుల యొక్క వికలాంగత్వం పర్సంటేజ్ తగ్గించినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ ని గ్రీవెన్స్ లో ఈరోజు శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి వికలాంగుల పెన్షన్లు తొలగింపు విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కోన రఘుపతి కలెక్టర్ ఆఫీస్ కి వచ్చిన వెంటనే అక్కడ ఉన్న వికలాంగులు తమ బాధను తన ఆవేదనలు ఆయనకు వివరించారు. ఈ విషయాలన్నీ మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి కలెక్టర్ దృష్టికి తీసుకొని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ కి వివరించి వినతి పత్రం అందించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి తొలగించిన నిలుపుదల చేసిన పెన్షన్లను గురించి విచారణ చేపట్టి తగు న్యాయం చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు , దివ్యాంగ విభాగం నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## బి జె డబ్ల్యు ఏ కార్యాలయ నిర్మాణానికి
# స్థలం యొక్క పట్టా మంజూరు చేయండి...



బాపట్ల జిల్లా, టుడే జర్నలిస్ట్ ప్రతినిధి: బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలానికి పట్టా మంజూరు చేయాలని బాపట్ల జర్నలిస్టులు సోమవారం జిల్లా కలెక్టర్ వెంకట మురళి కు వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు యూనియన్ కు అనుబంధమైన బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయ నిర్మాణం కోసం గతంలో అర్జీ పెట్టుకోగా ఇప్పటి శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు, అప్పటి శాసనసభ్యులు కోన రఘుపతి, శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ తదితరులు పూర్తిగా సహకారం అందించడమే కాక వారి సమక్షంలో శంకుస్థాపన కూడా పూర్తి చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో ఎంపీ నిధులు మంజూరు ఆగిపోవడంతో పనులు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. తిరిగి కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు మంజూరైన స్థలానికి సంబంధించి మంజూరు పత్రం పట్టా ను అందించవలసిందిగా యూనియన్ నాయకులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీని పై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి జర్నలిస్టులకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ధనరాజ్, కార్యదర్శి రాఘవేంద్రరావు, యూనియన్ సీనియర్ నాయకులు ఉప్పాల శ్రీనివాసరావు, ఘట్టమనేని సురేష్, కోటి ఉమామహేశ్వరరావు, యూనియన్ సభ్యులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా
# శాశ్వత పరిష్కారం చూపాలి
### బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీ



బాపట్ల జిల్లా ,: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు.సంబంధిత పోలీసు అధికారులతో



ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 58 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పి.జి.ఆర్.ఎస్ సెల్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మోసం చేసి దాడి చేసిన ఘటనలో నిందితులు అరెస్ట్




బాపట్ల జిల్లా, : తాకట్టులో ఉన్న బంగారాన్ని కంపెనీ తరఫున విడిపించడానికి వస్తే నమ్మించి మోసం చేయడమే కాక సహాయం చేద్దామని వచ్చిన వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన ఘటనలో పరారీలో ఉన్న నిందితులను బాపట్ల జిల్లా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. బాపట్ల జిల్లా వేటపాలెం పరిధిలో జరిగిన ఈ ఘటనపై చీరాల డిఎస్పి ఎండి మోయిన్ మాట్లాడుతూ వేట పాలానికి చెందిన పాత నేరస్తులు నేర ప్రవృత్తితో విజయవాడకు చెందిన ఒక కంపెనీ బంగారం వ్యాపారిని తక్కువ ధరకు బంగారం విక్రయిస్తామని నమ్మించి పిలిపించుకున్నారు. విషయం తెలియని సదరు వ్యాపారి నాలుగు లక్షల రూపాయలు తీసుకొని రాగా నిందితులు ఎప్పటిలాని తమ మోస బుద్ధిని చూపుతూ నగదును దోచుకోవడమే కాకుండా ఎదురు తిరిగిన వ్యాపారిపై దాడి చేసిన ఘటనలో నిందితులను అరెస్టు చేశామని డిఎస్పి తెలిపారు. తక్కువ ధరకు బంగారం ఇస్తామంటూ ఎవరైనా చెబితే నమ్మి మోసపోవద్దని తెలిపారు. పూర్తి సాంకేతిక సహకారంతో నిందితులను సులువుగా పట్టుకోగలిగామని డిఎస్పి తెలిపారు.

# కర్తవ్య నిర్వహణలో ఎస్సై ఆనంద్ చురుకైన పాత్ర



తెనాలి , : కర్తవ్యం నిర్వహణలో తెనాలి తాలూకా ఎస్సై కె. ఆనంద్ చురుకైన పాత్ర నిర్వహిస్తున్నారు. తాలూకా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో ఆయన నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘాను తీవ్రతరం చేశారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి డియస్పీ బి. జనార్ధన్ రావు, తాలూకా సి.ఐ. ఉమేష్ ల సూచనలను పరిగణనలోకి తీసుకుని, నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. మండల గ్రామాల్లో గంజాయి విక్రయదారులు,సేవన దారులపై ప్రత్యేక దృష్టి సారించారు.అల్లర్లు జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాటిని అణచివేయడంలో ఎస్సై ఆనంద్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి ఇటీవల జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందించారు.

# ఫిట్ ఇండియాలో భాగంగా సండే ఆన్ సైకిల్

## ర్యాలీని ఘనంగా ప్రారంభించిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల జిల్లా,: సైక్లింగ్ అనేది పర్యావరణ హితమైనదిగా ఉండటంతో పాటు, మానసిక ఒత్తిడిని నియంత్రించడంలో, శారీరక దృఢత్వాన్ని మరియు వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం, మరియు కాలుష్య నివారణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీను నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయం బాపట్ల పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం, చీలిరోడ్డు, మున్సిపల్ కార్యాలయం, పాత బస్టాండ్, గడియార స్థంభం సెంటర్, అంబేద్కర్ విగ్రహం వరకు సాగి, మళ్లీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది. అనంతరం పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యోగాసనాలు చేసి ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ఘనంగా ప్రారంభించామన్నారు. ప్రకృతితో స్నేహపూర్వకంగా ఉండే జీవనశైలి (ఎకో ఫ్రెండ్లీ) పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యానికి మేలు చేసేందుకు తోడ్పడుతోందని, పర్యావరణాన్ని రక్షించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గుండె సంబంధిత రోగాల నివారణ, మధుమేహ నియంత్రణ, ఒత్తిడిని తగ్గించడం, శరీర బరువు నియంత్రణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు సైక్లింగ్ ద్వారా పొందవచ్చని వివరించారు. పోలీస్ ఉద్యోగం నిత్యం ఒత్తిడితో కూడుకున్నదనీ, అలాంటి పనిలో ఆరోగ్యంగా ఉండేందుకు సైక్లింగ్ వంటి వ్యాయామాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. శారీరకంగా శక్తివంతంగా తయారయ్యేందుకు కూడా ఇది ఒక మంచి మార్గమని పేర్కొన్నారు. స్నేహితులు, బంధువులు, ఉద్యోగస్తులు సమూహాలుగా సైక్లింగ్ చేయటం వలన వారి మధ్య ఐక్యత, భావాలు, స్నేహ సంబంధాలు మరింత మెరుగవుతాయన్నారు. ప్రస్తుత సమాజంలో వాహనాల వాడకం పెరిగిన కొద్దీ వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం, వాతావరణ మార్పులు గణనీయంగా పెరిగిపోతున్నాయని, ఇవన్నీ మన ఆరోగ్యంపై మరియు భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వెల్లడించారు. ఈ పరిస్థితికి ప్రత్యామ్నాయంగా సైకిల్ వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని, సైక్లింగ్‌ను ఆరోగ్యకర అలవాటుగా ప్రజల్లో అలవరచేందుకు ప్రతి ఆదివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ర్యాలీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ రోజు నిర్వహించిన ర్యాలీలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు, ఇతర శాఖల ఉద్యోగులు, విద్యార్థులు తదితరులను భాగస్వాములుగా చేసుకొని మరింత విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి పి.విజయ సారథి, బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల టౌన్ సిఐ రాంబాబు, రూరల్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీరాలు పలకటం వల్ల ఉపయోగం ఏంది రాజా ...!

## వర్మ కు కౌంటర్ ఇచ్చిన కోన రఘుపతి




బాపట్ల జిల్లా, : బాపట్ల జిల్లా కేంద్రం మార్పు పై వస్తున్న వదంతుల పై బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ బాపట్లను మార్చితే తన పదవికి రాజీనామా చేస్తానని వర్మ బీరాలు పలకటం సరైనది కాదని మాజీ ఉపసభాపతి కోన రఘుపతి అన్నారు. ఆదివారం స్థానిక వైయస్సార్సీపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు ఆ వదంతులకు ఊతమిచ్చింది తెలుగుదేశం పార్టీ నాయకులేనని గుర్తు చేశారు. బాపట్ల ఏరియా వైద్యశాలకు రావలసిన 30 కోట్ల క్రిటికల్ కేర్ యూనిట్ను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించడం,అదేవిధంగా స్త్రీ శక్తి కార్యక్రమాన్ని చీరాలలో ప్రారంభించటం వల్ల ఇటువంటి అపోహలు వచ్చాయని దానిని మరిచి వైసిపి నాయకులే దుష్ప్రచారం చేస్తున్నట్లు మాట్లాడటం వర్మకు తగదన్నారు. ఇప్పటికైనా జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో పాటు నిలిచిపోయిన మెడికల్ కళాశాల ప్రభుత్వమే నిర్మించే విధంగా కృషి చేయాలని దానికి అవసరమైతే తాము పూర్తిస్థాయిలో సహకారాన్ని అందిస్తామని కోనా రఘుపతి తెలిపారు. ఇప్పటికే అధిక వర్షాలతో రైతులు నష్టపోయి ఉంటే దానికి తగ్గట్టుగా యూరియా బహిరంగ మార్కెట్లో దొరకపోవడం, అధిక ధరలకు అమ్మటం వంటి కార్యక్రమాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇటీవల ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు తొలగించడం పై స్థానిక నాయకుడు చల్లారామయ్య తన నిరసనను తెలియజేస్తే అతనిని ఆపడానికి వెళ్లిన వైసీపీ శ్రేణులపై అర్థంపర్థం లేని కేసులు బుక్ చేయటం సమంజసంగా లేదని వెంటనే కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. బాపట్ల జిల్లాను తీసుకురావడానికి తాను ఎంతో కృషి చేశానని అది కొంతమందికి తెలియక ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఒక జిల్లాగా ఏర్పడిందని వితండవాదం చేస్తున్నారని అన్నారు. తాను బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చించి వారి వద్ద నుండి ఎటువంటి అభ్యంతరాలు లేవని లేఖలు తీసుకొని పూర్తిస్థాయిలో కృషి చేయడం వల్లే బాపట్ల కేంద్రంగా బాపట్ల జిల్లా ఏర్పడిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఏర్పడిన జిల్లాలలో బాపట్ల జిల్లా ఒక్కటే అన్ని సౌకర్యాలతో కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని విషయాలను తేలిగ్గా తీసుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బాపట్ల మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయి ప్రారంభమైతే ఇది ఒక గేమ్ చేంజర్ గా మిగిలిపోతుందని ఆయన పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో కోన రఘుపతి వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయకుడు ఆదేశాల మేరకు ఈ రోజు బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ,రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గార్లతో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ:- పరిశీలకులతో కలిసి పార్లమెంట్ కమిటీ,అనుబంధ కమిటీ, సాధికార కమిటీల నుంచి ప్రతిపాదనలను స్వీకరించడం జరిగిందని ఆయా కమిటీల ఎంపికపై క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాయకుల వివరాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆయా కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. ఆయా కమిటీల నియామకాలపై పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రతిపాదనలను పార్లమెంట్ పరిశీలకులు అధ్యయనం చేసి అధిష్టానానికి నివేదిస్తామని అన్నారు. అనంతరం కమిటీల ఏర్పాటులో ఎవరికి స్థానం కల్పించాలనే విషయంలో పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంది. పార్టీ కోసం క్రమశిక్షణ,అంకితభావంతో పని చేసే నాయకులకు అధినేత నారా చంద్రబాబు , టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు నారా లోకేష్ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారని తెలిపారు.కార్యకర్తే అధినేత అని భావిస్తూ, కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దే..ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని సగర్వంగా తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి కార్యకర్తలు ప్రతి ఎన్నికల్లో అండగా ఉన్నారని అందుకు ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి ,వేధించినప్పటికీ వాటికి ఏమాత్రం భయపడకుండా టిడిపి విజయమే ధ్యేయంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కార్యకర్తలే టీడీపీకి కొండంత బలం అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి పనిచేసిన ప్రతి కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించి అలాంటివారికి ప్రభుత్వంలో పెద్దపీట వేసిందని తెలిపారు. టిడిపి జిల్లా కమిటీలో ఎంతో పారదర్శకంగా అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పించేలా పార్టీ అధిష్టానం రాష్ట్ర కమిటీ వేసి జిల్లా టీడీపీ అధ్యక్షునితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులను ఎంపిక చేస్తోందని తెలిపారు.సామాన్య కార్యకర్తలకు కూడా తెలుగు దేశం పార్టీ గుర్తించి ఈ కమిటీల్లో ఎంపిక చేసి పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఎంతో నిబద్ధతతో ,క్రమశిక్షణకు పెద్దపీట వేసిందని చెప్పడానికి ఇదే నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేపట్టిందని తెలిపారు. ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాదిలోపే అమలు చేసి సూపర్ హిట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని కొనియాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి పని చేయాలని అన్నారు. అదే విధంగా సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50 ఏళ్లు సినీ రంగ ప్రస్థానం చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ కి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకే గోల్డ్ ఎడిషన్లో చోటు సంపాదించడం ఎంతో అభినందనీయమని ఆయనకు ప్రత్యేకంగా బాపట్ల నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ,సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ , తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ , బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి , శాసనమండలి సభ్యులు,చీఫ్ విప్ శ్రీమతి పంచుమర్తి అనురాధ , వీరంకి వెంకటగురుమూర్తి , మన్నే సుబ్బారెడ్డి , రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ బాపట్ల పార్లమెంట్ నాయకులు పాల్గొన్నారు.



# మాజీ జెడ్పీటీసీని పరామర్శించిన బొజ్జల బృందమ్మ



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): తొట్టంబేడు మండలం మాజీ జెడ్పిటిసి ధనలక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు, విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి, టిడిపి సీనియర్ నాయకురాలు బొజ్జల బృందమ్మ ఆమెను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు, తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు,ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షులు రావెళ్ల మునిరజా నాయుడు, యూనిట్ ఇంచార్జ్ భాస్కర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ కొన్నలి రమేష్ పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన కన్నలి ప్రతాప్ రెడ్డి



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం కన్నలి గ్రామంలో ప్రభుత్వం పిలుపుమేరకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన గ్రామస్తులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు.

# డాక్టర్ ముక్కు కవిత గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్ ): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినోత్సవం వేడుకలను స్థానిక అంకాలమ్మ గుడి ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పసుపులేటి నారాయణ, కోటిరెడ్డి, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, సోమిశెట్టి నారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, ఓగురి నరసింహారావు, కావేరి రసూల్, మద్దిశెట్టి రమాదేవి, టిడిపి మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చాలి చాలని జీతాలతో
## దుర్భర జివితాలు గడుపుతున్న చెత్త సేకరణ కార్మికులు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):చెత్త సేకరణ కార్మికుల కు పనిముట్లు చేతి గ్లౌజ్లు ,మూతికి మాస్కులు, డెటాల్ లోషన్, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, టవల్స్, చెప్పులతో పాటు పలు సౌకర్యాలు కల్పించాలి. మున్సిపల్ వర్కర్స్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితం రెయిన్ కోట్ల పంపిని చేసిన నగర పాలక సంస్థకు ధన్యవాదాలు. రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ లు నగర పాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు.గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రక్కన సోమవారం రోజున వాటర్ ట్యాంక్ ఆవరణలో జరిగిన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేషన్ లో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికుల కు చేతికి గ్లాజులు, మూతికి మాస్కులు, డెటాల్ లోషన్, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, టవలల్స్, చెప్పులు మరియు ఇతర పని ముట్లు ఇవ్వాల్సి ఉండగా చాలా కాలం నుండి ఇవ్వడం లేదని, వీరికి సరైన సౌకర్యాలు కల్పించక పోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే అవి లేక అనారోగ్యానికి గురితున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.కావున వెంటనే వారికి రక్షణగా వారికి కావాల్సిన వస్తువులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ మరియు పరిశుద్ధ్య విభాగం అధికారులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ప్రతి డివిజన్ లో ఇంటింటికి చెత్త సేకరణ చేసే కార్మికులకు అదనంగా రోడ్లను ఊడవడం, చెత్త బండ్ల పై వెళ్ళడం, కాలువలు మరియు ఇతర పనులు అధికారులు చెప్పడం వల్ల వారు అధిక పని భారం వల్ల తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, కావున చెత్త సేకరణ చేసే కార్మికుల కు వేతనాలు అతి తక్కువ గా ఇవ్వడం వల్ల పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారికి ఇచ్చే వేతనాలు సరిపోవడం లేదని, చాలిచాలని జీతాలతో దుర్భర జివితాలు గడుపుతున్నారని, పని చేస్తున్న కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జిల్లా కలెక్టర్ స్పందించి రామగుండం నగర పాలక సంస్థ లో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు చట్ట బద్ధమైన సౌకర్యాలు, వేతనాలు చెల్లించాలని, డివిజన్ల సంఖ్య పెరిగినందున కార్మికుల సంఖ్యను పెంచాలని, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను ఆరోగ్యం కుదుట పడినందున తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా డివిజన్ లలో పని చేస్తున్న కార్మికుల ను మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని, వారిని మానసిక వేదింపులకు గురి చేయకుండా సమయ పాలన పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల హక్కుల రక్షణ కోసం కార్మికులు పోరాడాలి
### తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సమావేశం




రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 25:- బీడీ పరిశ్రమ రక్షణ కోసం పరిశ్రమలోని అన్ని కేటగిరీల కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కాముని గోపాలస్వామి అన్నారు.మెదక్ పట్టణంలో డిసెంబర్ 7,8,9 తేదిలలో జరిగే సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలో బీడీ కార్మికుల సమస్యల పై చర్చిస్తామన్నారు.రాష్ట్ర మహాసభల సందర్భంగా బీడీ పరిశ్రమ సంక్షోభం కేంద్ర ప్రభుత్వ విధానాలు అంశం పై సోమవారం నాడు రామాయంపేట మండల కేంద్రంలోని ఎర్రం విఠల్ ఫంక్షన్ హాల్ లో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.బాలమణి అధ్యక్షతన జరిగిన సెమినార్ లో గోపాలస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా



అయన మాట్లాడుతూ మినీ సిగరెట్ తయారు చేసే కార్పొరేట్ పరిశ్రమలను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమను ఉదేశ్య పూర్వకంగానే సంక్షోభంలోకి నెడుతుందన్నారు.లక్షలాది మందికి ఉపాధి చూపెడుతున్న బీడీ పరిశ్రమ జిఎస్టి పేరుతో పన్నుల భారాన్ని పెంచడం ద్వారా బీడీ పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్ళి కార్మికుల ఉపాధి దెబ్బ తింటుందన్నారు.ప్రభుత్వ విధానాలతో బీడీ పరిశ్రమ సంక్షోభం ఒక వైపు ఐతే యాజమాన్యాలు మరో వైపు వేతనాల్లో కోత విధిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు.పెరిగే ధరలతో పోలిస్తే ప్రస్తుతం చెల్లిస్తున్న కూలి ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక వేత్తలను రక్షించడానికి కార్మికుల విత్తనాల పెంపుదల జి.ఓ లు విడుదల చేయడం లేదన్నారు.ఒక వైపు ధరల భారం తక్కువ కూలీతో సతమతం అవుతుంటే నాసిరకం ఆకు తంబాకు,బీడీలలో కోత విధించడం మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు బీడి కార్మికుల స్తితి ఉందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క నూతన బీడీ కార్మికుల జీవన భృతి మంజూరు కాలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మాటలతో కాలయాపన చేస్తుందన్నారు.బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం తప్ప మార్గం లేదని పిలుపునిచ్చారు.అంతరం సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ జిల్లాలో బీడీతో సహా అన్ని రంగాల కార్మికులు సీఐటీయూ రాష్ట్ర మహాసభల జయప్రదానికి సహకరించాలన్నారు.రాష్ట్ర మహాసభల అనంతరం జిల్లాలో అని రంగాల కార్మికుల కోసం ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.వికలాంగల జాతీయ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆడివయ్య మాట్లాడుతూ సీఐటీయూ మహాసభల జయప్రదానికి తమ సంఘం పూర్తిగా సహకరిస్తుందన్నారు.వ్యవసా య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీడీ సంఘం జిల్లా కార్యదర్శి బి.బాలమణి,జిల్లా అధ్యక్షులు మంజుల,పద్మ,గౌతం,సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు లహరి తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ గ్రామంలో
## యూరియా లభ్యం కాక రైతులు రోడ్డుపై ధర్నా



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 25:- మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని కోనాపూర్ గ్రామంలో యూరియా లభ్యం కాక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం నాడు ఉదయం పెద్ద సంఖ్యలో రైతులు గ్రామ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు.దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయి,పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటల సాగు సీజన్ ప్రారంభమైనా ఇప్పటికీ యూరియా అందకపోవడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమాచారం అందుకున్న రామాయంపేట పోలీసులు అక్కడకు చేరుకొని రైతులను సర్ది చెప్పి ధర్నాను విరమింపజేశారు.యూరియా సరఫరాపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడవ వార్డులో
## మురుగు సమస్యలు అధికారులు పరిష్కరించాలి



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 25:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మూడవ వార్డులోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి శారద ఫంక్షన్ హాల్ వరకు మురుగు నీరు పారడానికి తగిన మోరీలు సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.గతంలో కొద్ది ఇండ్లు మాత్రమే ఉండడంతో చిన్న చిన్న మోరీలు నిర్మించగా ప్రస్తుతం ఈ ప్రాంతంలో గృహ నిర్మాణాలు భారీగా పెరగడంతో పాత మోరీలు సరిపోవడం లేదని,దీంతో మురికి నీరు వీధుల్లో నిల్వ అవుతూ దోమలు వృద్ధి చెంది దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అదనంగా రాత్రిపూట లైట్లు లేకపోవడం,చెత్త బండి ప్రతి రోజు రాకపోవడం వల్ల చెత్త పేరుకుపోతూ సమస్య మరింత తీవ్ర రూపం దాల్చిందని తెలిపారు.ఈ పరిస్థితిని తక్షణమే అధికారులు గమనించి మురుగు నీటి పారుదల సమస్యను పరిష్కరించాలని అధికారులను వారు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో హస్నోద్దీన్, జమీర్,సాల్మాన్,ఆరిఫ్, సయ్యద్,మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన
## మున్సిపల్ కమిషనర్ దేవేందర్



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 25:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన 400 మట్టి వినాయక విగ్రహాలను మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఎం.దేవేందర్ మున్సిపాలిటీలో పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా మట్టి విగ్రహాలను అందజేస్తోందని తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల జల కాలుష్యం పెరుగుతుందని,మట్టి విగ్రహాల వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.తదనంతరం మిగిలిన విగ్రహాలను మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులకు వార్డు అధికారులు,మహిళా రిసోర్స్ పర్సన్‌ల సమక్షంలో పంపిణీ పూర్తి చేస్తారని తెలిపారు.ప్రజలు అధిక సంఖ్యలో మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించారని సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వార్డు అధికారులు మహిళ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ కు
## బోనస్ మరియు అలవెన్స్ లు ఇవ్వాలి

రైల్వే సి డబ్ల్యూ ఎస్ పాండు నాయక్ కు వినతి పత్రం

సౌత్ సెంట్రల్ రైల్వే మల్టిపుల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ కు బోనస్ మరియు అలావెన్స్ లతో పాటు ఎన్ హెచ్ లు ఇవ్వాలని కోరుతూ రామగుండం రైల్వే సి అండ్ డబ్ల్యు డిపో (ఎస్ ఎస్ ఈ జనరల్) సి డబ్ల్యూ ఎస్ పాండు నాయక్ గారికి వినతి పత్రం అందించిన సౌత్ సెంట్రల్ రైల్వే మల్టిపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, తాజా మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ నేతృత్వంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు " రైల్వే డిపో లోని అన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వాలని గతంలొ పలుమార్లు యూనియన్ పక్షాన రైల్వే అధికారులకు, సదరు కాంట్రాక్టర్లకు కోరడమైనదని, చర్చించడం జరిగిందని, సదరు అధికారులు, కాంట్రాక్టర్ లు కూడ ఒప్పకోవడం జరిగిందని, కానీ కొన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికులకె బోనస్ ఇచ్చారు. సి డబ్ల్యూ ఎస్ ప్రత్యేక చోరువ చూపి అన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికుల కు బోనస్, అలవెన్స్ ఇచ్చేల తగు చర్యలు తీసుకోవాలని తెలియచేయడమైనదని, రామగుండం రైల్వే డిపో లొ కాంట్రాక్టు కార్మికుల వ్యవస్థ ఏర్పాటు అయి దశాబ్దకాలం దాటినప్పటికి ఇప్పటి వరకు ఎన్ హెచ్ ఇవ్వకపోవడం కాంట్రాక్ట్ కార్మిక వ్యతిరేక విధానంగా భావిస్తున్నాము. వెంటనే ఎన్ హెచ్ లు విధిగా వర్తింప చేయాలని కోరడమైనదని, సి డబ్ల్యూ ఎస్ కూడ సానుకూలంగా స్పందించి, ఉన్నతాధి కారులకు, కాంట్రాక్టరు కు తెలియచేస్తామన్నారని, అమలు చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారని, నిరంతరం రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ కు నిరంతరం యూనియన్ పోరాటం చేస్తుందని" అన్నారు. ఈ కార్యక్రమంలొ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ కుమార్ స్వామి, అసిఫ్, రజినీకాంత్, ప్రసాద్, సిసింద్రీ, అతిక్, శ్రావణ్, సతీష్, రాజు మరియు నాయకులు తంబాడి శంకర్ యూనియన్ సభ్యులు పాల్గోన్నారు.

## దాసరి చంద్రయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న
## బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకి రావు



మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో దాసరి చంద్రయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగింది వారి దశదిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రావుల జానకిరావు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వీరి కుటుంబానికి 50 కేజీల బియ్యము మరియు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. తదనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి భారతీయ జనతా పార్టీ మీకు ఎప్పటికీ అండదండగా ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండారపు రోహిత్ కుమార్, మండల యువమోర్చా అధ్యక్షుడు మోతి రవి, శివకుమార్, సీనియర్ నాయకుడు బడే జగన్మోహన్, ఎల్ల బోయిన నరేష్, భూత అధ్యక్షుడు గోపాలకృష్ణ, సమ్మయ్య, రాజేందర్, సతీష్ మొదలగువారు పాల్గొన్నారు

## తక్షణమే 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు చేయాలి

బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):ప్రభుత్వం హామీ ఇచ్చిన 42 శాతము బి సి రిజర్వేషన్లు వెంటనే అమలు పర్చాలి మరియు రాజ్యాంగం లో 9వ షెడ్యూల్లో బి సి రిజర్వేషన్లను చేర్చాలిబి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నదని అన్నారు.రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని,వెనుకబడిన వర్గాలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని అని మండిపడ్డారు. విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని,అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని,బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు.చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని,ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ సాయుధ రైతంగా పోరాట పురిటిగడ్డ తెలంగాణలో బిజెపి విభజన,విద్వేష రాజకీయాలను తెలంగాణ సమాజం అంగీకరించదు...రాష్ట్రంలోని బిజెపి నాయకులు సైతం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని వెంటనే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తున్నదని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పై పై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.మోసపురిత కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వీడి,తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.

## అర్చక ఉద్యోగుల మలిదశ సాధన సమితి
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్ ఎన్నిక



మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ): హైదరాబాదులోని బోలక్పూర్ భవాని శంకర దేవాలయ ప్రాంగణంలో సోమవారం రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమావేశం నిర్వ హించారు.ఈ సమావేశంలో అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి నూతన సంఘాన్ని కలిపి ఏర్పాటు చేసి రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.అర్చక ఉద్యో గుల మలిదశ(గ్రాంట్ ఇన్ ఎయిడ్)సాధన సమితి రాష్ట్ర ఉద్యో గుల అధ్యక్షుడిగా దురిశెట్టి విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా గొర్లపల్లి గణేష్ మల్లూరు శ్రీ హిమాచల లక్ష్మీనర సింహస్వామి ఆలయం సిబ్బందిలను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సభ్యులందరూ కలిసి రాష్ట్ర కమిటీని ఘనంగా సత్కరించారు.

## పీకే రామయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ ప్రజలకు రేషన్ కార్డుల మంజూరు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ధన్యవాదాలు తెలిపిన మడిపెల్లి మల్లేష్



రామగుండం మండలం, రిపోర్టర్-(శుభోదయం న్యూస్) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీ, మరియు ఇందిరమ్మ కాలనీలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాలతో రేషన్ కార్డులు అందజేసినట్లు డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఏ ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వకుండా అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా ద్రోహం చేసిందని కెసిఆర్ చేసిన మోసాన్ని ప్రజలు గమనించి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం జరిగిందని అసెంబ్లీ ఎలక్షన్ ప్రచార సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్క పేదలను గుర్తించి తెల్ల రేషన్ కార్డు అందజేసి సన్న బియ్యం అందజేస్తామని మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి ఒక్క పేదలకు తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తూ సన్న బియ్యం అందిస్తున్నారని మా డివిజన్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తూ మా ప్రజల ముఖంలో చిరునవ్వులు చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మా ఒకటవ డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్ననాని మడిపెల్లి మల్లేష్ అన్నారు,పికె రామయ్య కాలని మరియు ఇందిరమ్మ కాలనీలో ఎక్కువ శాతం నిరుపేదలు ఉంటారని ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు అందాలని ఆలోచన చేసి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కు మా డివిజన్ ప్రజల లిస్టు పంపడంతో దాదాపు మొదటి విడుతగా 150 మందికి తెల్ల రేషన్ కార్డులు మంజూరైనయని మా డివిజన్ ప్రజలకు తెల్ల రేషన్ కార్డు రావడానికి ఎంతగానో కృషి చేసిన రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

జై గణేష భక్తి సమితి తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారులు, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, అరిగింటి శారదా రెడ్డి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్టు 25: గణేష్ నవరాత్రులలో భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఏర్పాట్లు చేసుకోవాలని జై గణేష భక్తి సమితి తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారులు అరగంటి శారద రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు, మరియు దేవీ నవరాత్రుల మండపాలకు 27-8-25 నుండి 6-9-25వరకు, మరియు 24-9-25 నుండి 2-10-25 వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా భక్తుల పాటించాల్సిన జాగ్రత్తలు తెలిపారు. 1) మట్టి గణపతిని పూజించండి,భారీ విగ్రహాలు నియంత్రించండి. 2) మండపాలు కరెంటు తీగలకు దూరంగా వేయండి. 3) విగ్రహాలు వాహనాల్లో తరలించేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూడాలి. 4) మండపాలు చుట్టూ ఉన్న పేషెంట్లకు భారీ సౌండ్స్ పెట్టకుండా ఇబ్బంది కలగకుండా చూడాలి. 5) రంగుల విగ్రహాలతోటి నీటిని కలుషితం చేయకూడదు. 6) నిమజ్జనం రోజు కరెంటు తీగలను, చెట్లను గమనిస్తూ విగ్రహాన్ని తరలించండి.

## వసంతపురంలో చేపలు పిల్లలు కలిపిన గ్రామస్తులు



తెలంగాణ స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్):పరకాల కాన్స్టిట్యూషన్ గ్రేటర్ వరంగల్ 17 వ డివిజన్ వసంతాపురంలో గ్రామస్తుల ఐక్యతతో కులాలకు మతాలకు అతీతంగా యువకులు పెద్దలు అందరూ కలిసి వసంతాపురం పెద్ద చెరువు, జెల్లాకుంట, పంతుల చెరువు,లో గ్రామస్తులు ఐక్యతతో తమ వంతు వాటాగా వసూలు చేసిన డబ్బులతో చెరువులలో చేపలు కలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## స్థానిక సమస్యలతో ఇబ్బందులుపడుతున్న ప్రజలు పట్టించుకోని పాలకులు

### స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):స్థానికంగా గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలుసతమతమవుతున్న పట్టించుకునే నాదులే లేకుండా కరువయ్యారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పులిగిల్ల వర్కట్ పల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీల ముందు నిర్వహించిన ధర్నా సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు లేక స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు నిధుల లేమితో సమస్యలను పరిష్కరించకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.పులిగిల్ల నుండి కేర్చిపల్లి వరకు అధ్వానంగా మారిన బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని అనేక సందర్భాల్లో ఆందోళన నిర్వహించిన అధికారులు,ప్రభుత్వం స్థానికప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు పులిగిల్లలో పల్లె దవాఖాన నూతన భవనాన్ని నిర్మించాలని గ్రామాల్లో కోతుల,కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు. వర్కట్పల్లి నుండి పొద్దుటూరుకు వెళ్లే మట్టి రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు పడి ప్రజలు రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వర్కట్ పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన ఈదుల వాగులో బ్రిడ్జి నిర్మాణం చేయాలని మూసి లోకి వెళ్లే తూర్పు బాటకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామంలో పోసిన సి సి రోడ్లకు ఇరువైపులా మట్టి పోయడం మర్చిపోయారని వెంటనే మట్టిని పోయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,పులిగిల్ల శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,వర్కట్ పల్లి శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి,సహాయ కార్యదర్శివేముల నాగరాజు,నాయకులు దొడ్డి బిక్షపతి,మెట్టు రవీందర్ రెడ్డి,చేగురి నర్సింహ,వేముల అమరేందర్, మాడుగుల వెంకటేశం,వేముల చంద్రయ్య,వడ్డెమాని రవి,వనంయాదయ్య, బొడ్డురాములు,వరికుప్పల నరసింహ,బుగ్గ కిష్టయ్య,గోగు కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలోమండలంలోని స్థానిక సమస్యల పైన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమానికి మండలానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తంరెడ్డి హాజరయ్యారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అనేక సమస్యలు ప్రస్తావించారు.గ్రామాలలో డ్రైనేజీ,వీధి దీపాలు,పారిశుద్ధ్యకార్యక్రమాలు,ఊరికి దగ్గరగా ఉన్న కాలువల వెంట కలవట్ల నిర్మాణం, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాల్లో,మరియు ఇతర గ్రామాలను కలుపుతూ ఉన్నటువంటి రోడ్లను పునర్నిర్మించాలి, మారమత్తులు చేపట్టాలి,రైతులకు అందించే ఉచిత విద్యుత్తు ఈ మధ్యకాలంలో తక్కువ సమయంఅందిస్తున్నారు,ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నాణ్యమైన 24 గంటల వ్యవసాయ విద్యుత్తు అందించాలి లేనియెడల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు.భీమలింగం హై లెవెల్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట,స్థానిక ఎమ్మెల్యే చొరవచూపి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.బునాది గాని కాలువ పనులను వెంటనే పూర్తి చేసి నీటి విడుదలచేయాలి.మండల కేంద్రంలోరైతులకు ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులు,గంజాయి మహమ్మారిని అరికట్టాలి,వలిగొండ మండల కేంద్రంలోనీ ప్రభుత్వాసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు కల్పించాలి,అదేవిధంగా మండల కేంద్రంలో రెండో వార్డు,మూడో వార్డులో ప్రజలకు నీటి కొరతను తీర్చాలి,ఇవే కాకుండా ఇంకా అనేక స్థానిక సమస్యలను గుర్తించిపరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ తరపున డిమాండ్,అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వోకి మెమోరండం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్,బంధారపు లింగస్వామి,జిల్లా నాయకులు ఎలిమినేటి వెంకటేశం,కందుల తానీషా,రాచకొండ కృష్ణ,మందారపు రాములు,మందుల లక్ష్మి,మైసొల్ల రామ నర్సు,బచ్చు శ్రీనివాస్, బొడిగె ఆనంద్, రావుల పద్మారెడ్డి, మండల నాయకులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, లోడే లింగస్వామి, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, కొత్త రామచంద్రం, పిన్నింటి నరేందర్ రెడ్డి, దయ్యాల వెంకటేశం, ఆవుల శీను,రేగుర్ అమరేందర్,రేగు శ్రీధర్,బుంగమట్ల మహేష్,హరికృష్ణ, పబ్బు రమేష్, చెరుకదానయ్య,కట్ట దానయ్య,కీర్తి వెంకటేశం,ఏరువ కృష్ణ,గుర్రం కుమారస్వామి, మండలోజు రాజేశ్వర చారి నాగేల్లి సందీప్, లాలయ్య, జంగయ్య, ఎర్రవోలు జంగయ్య, గట్టు రాజు, సైదులు రెడ్డి సురేష్,కట్ట బిక్షం వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన ఉండారి రామకృష్ణ, భార్య ప్రీతి కొన్ని రోజుల క్రితం ఏరియా హాస్పిటల్ లో డెలివరీ అయ్యింది,నాలుగు రోజులు అవుతుంది, శ్వాస ఆడక పోవడంతో ఇబ్బంది పడుతూ గాంధీ ఆసుపత్రిలో మరణించారు,వారి యొక్కకుటుంబ సభ్యులకి,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరిలో ఎస్ బిఎం నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం భూమి పూజ చేసిన ఆలయ చైర్మన్



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) ఆగస్టు 25: వర్గల్ మండలం నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛభారత్ మిషన్ నుండి 3 లక్షల నిధులు మంజూరు అవడంతో సోమవారం ఆలయ చైర్మన్ రవీందర్ గుప్తా వర్గల్ ఎంపీడీవో మచ్చేందర్ మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జగ్గయ్యగారిశేఖర్ గుప్తా, కొత్తపల్లి శ్రీనివాస్, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## డాక్టర్ బివి పట్టాభిరామ్ స్మారక జాతీయ అవార్డులు




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో మనోవికాస రంగంతో పాటు మూఢనమ్మకాల నిర్మూలన రంగంలో అత్యంత ప్రతిభ చూపిన ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురికి డాక్టర్ బి వి పట్టాభిరామ్ స్మారక మొదట జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం ఏ కరీం ఈ సందర్భంగా అవార్డు గ్రహీతల వివరాలు వెల్లడించారు. మైమ్ కళాధర్ (హైదరాబాద్), డాక్టర్ యస్.మనోహర్ రావు (రాజమండ్రి), రంగనాథ్ (నిజామాబాద్), బండి శంకర్ ( కరీంనగర్), ఆర్ సీ శేఖర్ (తెనాలి), ఆంజనమూర్తి (హైదరాబాద్), డాక్టర్ వీడియాల చక్రవర్తి (మచిలీపట్నం), శివా రెడ్డి (హైదరాబాద్), డాక్టర్ జ్యోతి (విజయవాడ), లక్ష్మి (విజయవాడ). ఈ జాతీయ అవార్డులను సెప్టెంబర్ పదవ తేదీన హైదరాబాద్ లో జరుగనున్న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా బహుకరించనున్నట్లు డాక్టర్ ఎం ఏ కరీం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మ్యాజిక్ అకాడమీ అధ్యక్షుడు మర్రి రమేష్ గౌరవ అతిథిగా పాల్గొననున్నారు.



## సీబీఐటీలో విద్యార్థుల ప్రవేశ కార్యక్రమం (సిప్ )లో భాగంగా మొక్కలు నాటారు



హైదరాబాద్, ఆగస్టు 25, (శుభోదయం న్యూస్): గండిపేట్‌లోని చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో విద్యార్థుల ప్రవేశ కార్యక్రమం లో భాగంగా మామిడి, వేప మరియు ఆయుర్వేద మొక్కలు నాటారు. పర్యావరణ హితాన్ని ప్రోత్సహించడం, విద్యార్థుల్లో పచ్చదనం ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు మాట్లాడుతూ, "నేడు నాటిన ఒక చెట్టు రాబోయే తరాల ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు క్యాంపస్‌ను పచ్చదనంతో నింపడమే కాకుండా, విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిప్ సమన్వయకర్తలు, మొదటి సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, సమాజ హితం పట్ల సీబీఐటీ యొక్క నిరంతర కట్టుబాటును మరోసారి చాటిచెప్పింది.

## తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు

### టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాల తోటి త్యాగాలతోటి జైలు నిర్బంధాలను లెక్కచేయకుండా రబ్బర్ బుల్లెట్లను లెక్కచేయకుండా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను నేటి వరకుగుర్తించకపోవడం దారుణమని ఆయన అన్నారు.జార?ండ్ తరహాలోఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని హామీ లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలముతో పాటు 30 వేల రూపాయల పెన్షన్ ఇంటి స్థలాలు హెల్త్ కార్డు ఇచ్చి వెంటనే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మియాపూర్‌లో ఆగిపోయిన రహదారి పనులు ఇబ్బందుల్లో ప్రజలు



హైదరాబాద్, మియాపూర్ ప్రతినిధి – హేమప్రియ (శుభోదయం న్యూస్): ఆగస్టు 25: మియాపూర్ ప్రజయ్ షెల్టర్స్ సమీపంలో జరుగుతున్న రహదారి మరమ్మతు పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంక్రీటు రహదారి కొంత వరకు మాత్రమే పూర్తి కాగా, మిగతా భాగం మట్టి రహదారిగా వదిలేయడంతో వర్షాలు పడినప్పుడల్లా అక్కడ నీరు నిలిచిపోతోంది.దీంతో వాహనదారులు జారి పడే ప్రమాదం, పాదచారులు నడవలేని పరిస్థితి నెలకొంది. నిల్వ నీటి కారణంగా దోమల సమస్య పెరిగి, వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "రోజూ పిల్లలు స్కూల్‌కి వెళ్లడమే కష్టమైపోయింది. వాహనాలు జారిపడే ప్రమాదం ఉంది" అని ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశారు. మరో మహిళ మాట్లాడుతూ, "రోడ్డు పక్కన నిలిచిన నీటివల్ల దోమలు పెరిగాయి. ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి" అని తెలిపారు. స్థానికులు పలుమార్లు జి హెచ్ ఎం సి అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు స్పందన రాలేదని ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని ప్రజలు పేర్కొన్నారు. ప్రజలు తక్షణమే పనులను పూర్తి చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేలా ఆలోచిస్తున్నామని హెచ్చరించారు.



## మేడారం జాతర అభివృద్ధి పనులు ఆదివాసి నిరుద్యోగ సంఘాలకు కేటా యించాలి

### మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయ కులు ఈసం యాద య్య,మన్య సీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు డిమాండ్

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):ములుగు ఏజెన్సీలో రెండు సంవత్సరా



లకో ఒక్కసారి జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీల జాతర అభివృద్ధి ప నులకు 100/-కోట్ల రూపాయల కేటా యించిన ఏ ఒక్క పని కూడా ఆదివాసి సంఘాలకు ఆదివాసి కాంట్రాక్టర్లకు ఇవ్వ కుండా షెడ్యూల్ ఏ రియాలో ఆదివాసి గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా టెండర్ల పేరుతో గిరిజనే తరుల కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు కమిషన్లకు కక్కుర్తి పడి ఇంజనీరింగ్ అధికారులు ఆదివా సులకు తీరని అ న్యాయం చేస్తున్నా రని మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయ కులు ఈసం యాద య్య,మన్య సీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజులు ఆవేదన వ్యక్తం చే స్తూ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఐటీడీ ఏపిఓ దృష్టి పెట్టి వెనుకబడిన ఆదివా సుల పక్షాన నిలబడి ఆదివాసులు ఎదు గుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు.

## ఆశ్రమ స్కూల్ హాస్టల్లో హెల్త్ క్యాంపు



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):మంగపేట మండలం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరి ధిలోని ఆశ్రమ స్కూ ల్%d%గర్ల్స్ హాస్టల్లో డాక్టర్ యమున హెల్త్ క్యాంపు నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి చేతుల పరిశుభ్రత గురించి, తినేముందు తిన్న తర్వాత శుభ్రంగా కడుక్కోవాలని హాస్టల్లో బట్టలు కానీ టవల్స్ కానీ తడి లేకుండా పొడిగా ఉంచుకోవాలని ఒక్కరివి ఇంకొకరు వాడకూడదని విద్యా ర్థులకు అవగాహనా కల్పించారు.విద్యా ర్థులకు జ్వరం వస్తే వెంటనే చుంచుపల్లి ఆస్పత్రికి తీసుకొని రావాలని వార్డెన్ కు ప్రిన్సిపల్ కు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, హెచ్ వి పద్మ,ఏఎన్ ఎం భాగ్యలక్ష్మి,పా ల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కమలాకర్ కు సన్మానం



రేగొండ, మండల్ రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం కోశాధికారిగా ఉన్న బండి కమలాకర్ గౌడ్ ను ఫోటో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కోశాధికారి భీమిడి మాధవరెడ్డి సన్మానం చేశారు.సోమవారం గణపురం మండలం చెల్పూర్లోని ఓ హాల్లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరగగా ఈ క్రమంలోనే రేగొండ మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారిగా పని చేస్తున్న బండి కమలాకర్ గౌడ్ కమిటీ కృషికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ కమలాకర్ ను శాలువాతో సన్మానించి పురస్కారం అందజేసింది.ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘుపతి, జిల్లా కోశాధికారి ఎల్దండి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరు సుదర్శన్, మోరె మొగిలి, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు సింగరి సతీష్, కుటుంబ భరోసా అధ్యక్షులు మల్లెబోయిన స్వామి, మండల ఫోటోగ్రాఫర్స్ చుక్క ప్రశాంత్, పల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్, మైస బదుషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం మండల అధ్యక్షులుగా దుంపేటి బిక్షపతి



రేగొండ మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ కుమ్మర సంఘం మండల అధ్యక్షులుగా దుంపేటి బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ కుమ్మర సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా గౌరవ అధ్యక్షులు, ఇన్చార్జి ఆకారపు శంకర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకారం శంకర్ మండల కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. మండల కేంద్రంలోని రావులపల్లికి చెందిన దుంపేటి బిక్షపతి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైనట్లు జిల్లా ఇన్చార్జి ఆకార శంకర్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా దుంపేటి పోషాలు, మండల ప్రధాన కార్యదర్శిగా చిగురు మామిడి మోహన్, కోశాధికారిగా ఆరుట్ల రఘు, సహాయ కార్యదర్శిగా నాంపల్లి శంకర్, కార్యదర్శిగా అన్నారపు రాజేందర్, ప్రచార కార్యదర్శిగా అన్నారపు సతీష్, సలహాదారులుగా అన్నారపు శంకరయ్య, పెద్దపెల్లి రమేష్, శనిగిరపు వెంకన్న, అన్నారపు భాస్కర్, దుంపేటి నాగరాజులను ఏకగ్రీవంగా నియమించినట్లు శంకర్ తెలిపారు. నూతన అధ్యక్షులుగా నియమితులైన దుంపేటి బిక్షపతిని జిల్లా, మండల నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించిన కుల సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మర కుల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం నాయకులు ఇటకాల రమేష్, కూనారపు రఘు, సముద్రాల రాజు, కొండపర్తి ఇస్తారి, ఆవు నూరి రామన్న, ఓదెల చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



శుభోదయం ప్రతినిధి ప్రవీణ్ శంకర్‌పల్లి: ఆగస్టు 25: అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేవెళ్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్ రవీందర్ రెడ్డి ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో, నివాసగృహాలు, గిడ్డంగులు, గ్యాస్ లీకేజీ తదితర ప్రదేశాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అగ్నిప్రమాదాలను ఏవిధంగా అదుపు చేయవచ్చో ప్రాక్టికల్ గా డెమో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ విజయ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ పావని, ఇన్చార్జి అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పైన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు –25: రాష్ట్ర రేషన్ డీలర్లకు ఎప్రిల్ నుండి ఆగస్ట్ వరకు 5 నెలల కమీషన్ డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా కమీషన్ డబ్బులు వెంటనే ఇప్పించవలసిందిగా కోరుతూ, ఏ నెల కమీషన్ ఆ నెలలోనే చెల్లించగలరనికాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ డీలర్ల కొరకు మానిఫెస్టో లో పెట్టిన 5000 రూ.ల గౌరవ వేతనం, మరియు కమీషన్ పెంపు ను వెంటనే ప్రకటించాలని కోరుతూ. మా ఆవేదనను ప్రభుత్వానికి తెలుపుట కొరకై సెప్టెంబర్ 5 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజు రేషన్ షాప్ లను బంద్ చేయాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాష్ట్ర సివిల్ సప్లయ్ కమీషనర్ కి విజ్ఞపణ పత్రం సమర్పించి ఇచ్చిన పిలుపు మేరకు బంద్ పాటిస్తున్న విషయం గురించి పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది . ఈ కార్యక్రమం లో అన్ని మండలాల అధ్యక్షులు ప్రదాన కార్యదర్శులు,జిల్లా మండలాల ప్రతినిధులు డీలర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది మద్దెల నరసయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి మండల అధ్యక్షులు శంకర్. ఎలిగేడు మండల అధ్యక్షులు రాజయ్య.ధర్మారం మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్. పాలకుర్తి మండల అధ్యక్షులు ప్రభంజన్ రెడ్డి. సుల్తానాబాద్. ఎలిగేడు మండల మహిళా సోదరులు అంతర్గామ్ గోదావరిఖని మంథని. మండలాల డీలర్లు పాల్గొనడం జరిగినది.

# కమ్యూనిస్ట్ దిగ్గజమా నీకు లాల్ సలాం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -25: భారత కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్గొండా మాజీ పార్లమెంట్ సభ్యులు మరణించడం పార్టీకి దేశానికే తీరని లోటు అని అన్నారు. దేశం లో వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. వామపక్ష పార్టీ లను ఒక తాటిపై తెచ్చిన గొప్ప నాయకులు తాను ప్రజలకు ఎన్నో పోరాటల ద్వారా వారి హక్కులకై పోరాడిన ఉద్యమ నేత అని అన్నారు. రానున్న రోజుల్లో సురవరం సుధాకర్ రెడ్డి ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ ప్రజా పోరాటాలు చేస్తామని తాండ్ర సదానందం అన్నరు. జిల్లా కేంద్రం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఆరెపల్లి మానస్ కుమార్. చంద్రగిరి ఉదయ్. కల్లేపల్లి నవీన్. కల్లేపల్లి రవి. బండారి సదానందం.మాచర్ల అంజి. ఆరెపల్లి మనీష్.తదితరులు పాల్గొన్నారు.

# ఎలమంచిలి శ్రీనివాసరావును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొర్రి శివయాదవ్, డాక్టర్ బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యులు మేకల రాములు ఎంపీటీసీల సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎలమంచిలి శ్రీనివాసరావు నీ ఆయన నివాసం వర్నిలో సోమవారం రోజున సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కొరకు అహర్నిశలు కృషిచేసి, ఎవరు లేని సందర్భంలో కూడా పార్టీని తన భుజస్కందాలపై మోశారని, అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని, బాన్సువాడ నియోకజ వర్గ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీలో చేరుతాననడం, ఈనెల 28న తెలంగాణ భవన్ లో కేసీఆర్, కేటీఆర్ గార్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో శ్రీనన్న చేరుతున్న శుభ సందర్భంగా తమ పార్టీకి, బిఆర్ఎస్ నాయకులకు ఆనందకరమని సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి, పూలబోకె అందించడం చేయడం జరిగిందని, సర్వేలన్నీ చెప్పినట్టు బాన్సువాడ బై ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ విజయడంక మోగించడం ఖాయమని వారు తెలిపారు.

# బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి



**మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) బెల్లంపల్లి ఈరోజు 25 0 8 2025 సోమవారం భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో గతంలో 2007 నుండి 2014 కాలంలో బెల్లంపల్లి పట్టణ(అర్బన్) కి సొంత స్థలం లేని పేద ప్రజలకు ఇంద్రమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది. అట్టి లబ్ధిదారులకు బెల్లంపల్లి పోలీస్ హెడ్ కోటర్ పక్కనగల ఎల్లమ్మ లే అవుట్ కు సంబంధించిన 170 పీపీ లో బెల్లంపల్లి పట్టణ ప్రాంతంలోని 34 వార్డుల్లో ఉన్నటువంటి కొంత మంది పేద ప్రజలకి అప్పటి ప్రభుత్వం ఇంద్రమ్మ ఇండ్లు ప్రభుత్వం కేటాయించిన నటువంటి స్థలంలో వారు కొంతమంది ఇల్లు కట్టుకున్నారు, కొంతమంది కట్టుకోలేదు,కట్టుకున్న వారి ఇల్లు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కూలగొట్టడం జరిగింది.అది తెలిసిన తర్వాత ఎమ్మార్వో ఆఫీస్ (గ్రామపంచాయతీ కార్యాలయం)లో పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత పర్మిషన్ అనేది పెండింగ్లో ఉంది.ఆ పర్మిషన్ కోసం వారు ఎదురు చూస్తున్నటువంటి సమయం లో కొంతమంది కబ్జాచేసి అర్హులైన వ్యక్తులకి సంబంధించిన భూమి వారికి చెందినది కాదని బెదిరిస్తున్నారూ అనే ఈ విషయం తెలిసినా వెంటనే దార కళ్యాణి భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి అధ్యక్షులు స్పందించి సబ్ కలెక్టర్ గారి దృష్టికి సమస్యను తీసుకెళ్లి వివరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్ సీనియర్ నాయకులు జిదుల రాములు కోదాటి కళావతి చింతకింది లావణ్య షేక్ గౌస్ బాబా మరియు బాధితులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.**

# గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా పార్టీ ప్రతిష్టకు కృషి

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -25: పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని గర్రెపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్,వొడ్డి ప్రసాద్ రావు లోకాపేట మాజీ సర్పంచు. కొక్కిరాల మహేశ్వర్ రావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుల్తానాబాద్, ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్, మండలాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వ పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్న కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళు తున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీలు పొంతన లేని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఒక్కొక్క వర్షపు బొట్టును ఒడిసిపట్టి ఎల్లంపల్లి ప్రాజెక్టు కడెం చెరువుల ద్వారా ప్రజలకు రైతులకు త్రాగు సాగునీరు అందిస్తుంటే అవగాహన లేని మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం మోటార్లను స్టార్ట్ చేస్తామంటూ మాట్లాడుతున్నారని అన్నారు. ఒక్కో బి ఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధి అధికారం కోల్పోయిన అనంతరం మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు యూరియా అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్ లో పెడుతూ రైతుల మని ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవని గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత ఎమ్మెల్సీ ఎమ్మెల్యేగా తమపై ఉందని పేర్కొన్నారు.

**ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ.**

తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా తెలంగాణ సాధన కోసం కృషి చేశానని సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి జరగాలని గతంలో బిఆర్ఎస్ పార్టీతో పని చేశానని తిరిగి అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులు తమ సొంత ఆస్తులను పెంచుకునేందుకే ప్రయత్నించారు. తప్పు అభివృద్ధిని విమర్శించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలతో తాను అనేక సందర్భాలలో చర్చించారని రాహుల్ గాంధీ టీమ్ మెంబర్గా ఉండి పార్టీ ప్రతిష్టకు కృషి చేశానని పేర్కొన్నారు.. పెద్దల సభలు ఉన్న ప్రజా ప్రతినిధులు రాష్ట్రాల లో ప్రభుత్వాలు అభివృద్ధి చేపడుతుంటే సహకరించాలి తప్ప అడ్డుకోకూడదని బిజెపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలను పెండింగ్ బిల్లులను ప్రస్తుతం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తాను పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిని రానున్న రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తో కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యతానని నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికలలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులుగా గెలిపించే విధంగా తోడ్పడుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు. అనంతరం 300 మంది నాయకులు మరియు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి




రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 25:- జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాల్ చారి అన్నారు.సోమవారం నాడు రామాయంపేట,నిజాంపేట,నార్సింగి మండల కేంద్రాల్లో టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.రామాయంపేట పట్టణ అధ్యక్షులు బసన్నపల్లి




మల్లేశం ఆధ్వర్యంలో ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ దయాల్ చారి జర్నలిస్టులకు సభ్యత్వం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలను పరిష్కరించుకొని హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు.టీయూడబ్ల్యూజేఏ రాజకీయ పార్టీకి మద్దతుగా పనిచేయదని,పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మంచి పనులు చేస్తే స్వాగతిస్తామని,జర్నలిస్టులకు సమస్యలు సృష్టిస్తే మాత్రం ఎవరిపైనైనా పోరాటం చేస్తామని హెచ్చరించారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్లు పొందని జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్లు మంజూరు అయ్యేలా,యూనియన్ తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అలాగే జర్నలిస్టులకు త్వరలోనే ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీయూడబ్ల్యూజే ముందుండి పోరాడుతుందని భరోసా కల్పించారు.టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ యూనియన్ సభ్యులు కొత్త వారైనా,పాతవారైనా తప్పనిసరిగా యూనియన్ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యులు మిన్ పూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా హాస్పటలల్లో పనిచేస్తున్నాయని,అవసరం ఉన్నవారు సంప్రదిస్తే వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఐజేయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బుక్క అశోక్ మాట్లాడుతూ దాదాపుగా జిల్లాలో అన్ని మండలాలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయని,ఇంకా డబుల్ బెడ్ రూమ్ లు అందని మూడు నాలుగు మండలాల విలేకరులకు కూడా,డబుల్ బెడ్ రూమ్ లు అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అంపటి సంతోష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఒక ధైర్యంగా టీయూడబ్ల్యూజే పనిచేస్తుందన్నారు.అనంతరం వివిధ జర్నలిస్టు సంఘాలకు చెందిన పలువురు జర్నలిస్టులు టీయూడబ్ల్యూజేలో చేరారు.వారికి శంకర్ దయాల్ చారి సభ్యత్వ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగరాజు,జిల్లా కోశాధికారి వూడెం దేవరాజ్,జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్,మాజీ రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సత్యనారాయణ,సీనియర్ జర్నలిస్టులు అమరేందర్ రెడ్డి, పటేరి రాము,రాగి లింగం కట్ట ప్రభాకర్, బొంతల సత్యనారాయణ,బల్ల యాదగిరి,రామారపు యాదగిరి,కర్రే నరేందర్, నారాయణ,ప్రభుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీ పీ మండల్ 107 వ జయంతి.

బీపీ మండల్ 107వ జయంతి సందర్భంగా సోమవారం నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ కేంద్రంలో బీపీ మండల్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా బీ సీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీ సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీపీ మండల్ 40 సూత్రాలు ప్రవేశపెట్టి నాడు అన్నారు. 1990లో ఆనాడు ప్రధాని వీపీ సింగ్ 27% ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది అన్నారు. అప్పుడున్న రాజకీయ ఒత్తిళ్లు అగ్రవర్ణాలు ఏకమై తన పదవిని కూడా త్యాగం చేసినటువంటి బీ సీ ల అభివృద్ధి కోసం చేసినటువంటి నాయకులు మిగతా 39 సూత్రాలు బీసీలు ఏకమై పోరాటం చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. బీసీల దళపతి ,బీ సీ ల ఉద్యమ నేత రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న సోమవారం ఇందిరా పార్క్ దగ్గర సత్యాగ్రహ దీక్ష కు నల్గొండ జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివెల్లి సంఘీభావం తెలపడం జరుగుతుంది అన్నారు . బీసీలకు చట్టసభల్లో తో ,పాటు 42 శాతం రిజర్వేషన్లు, ఉద్యోగాల్లో, ఆర్థికంగా హార్దిక అభివృద్ధి చెందే అంతవరకు బహుజనులు ఏకమై పోరాటం చేయాలని పిలుపునియ్యడం జరిగింది . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేణి యాదవ్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి పుట్ట ఎంకన్న గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజ్, కర్నాటి మచ్చ గిరి ,కస్తూరి రవీందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల లో భాగంగా, మొదటి రోజు, నల్గొండలో నేత్రదానం అవగాహన కార్యక్రమం.

..కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశానుసారం "40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల వార్షికోత్సవాలను" పురస్కరించుకుని, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ %-% ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా నల్గొండ క్లాక్ టవర్ సెంటర్ వద్ద నేత్రదాన అవగాహన కేనోపీ ని ఏర్పాటు చేసి, ప్రజలకు నేత్రదానం ప్రాముఖ్యతను తెలియజేశారు. 500కు పైగా ప్రచార పత్రికలను పంపిణీ చేస్తూ, మరణానంతరం నేత్రదానం ద్వారా రెండు కార్నియా అను కంటిపొర లను దానం చేయడం ద్వారా, ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించే మహొన్నతమైన కార్యం చేయవచ్చు అని, చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ వివరించారు.ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ అడ్వకేట్ లయన్ కె.వి.ప్రసాద్ ప్రారంభించి, ప్రజలు నేత్రదానానికి ముందుకు రావాలని, తన సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 170 మంది కుటుంబ సభ్యుల సహకారంతో వారి ఆత్మీయులు పార్థివ దేహాల నుండి 340 కార్నియా అను కంటి పొరలను సేకరించుట ద్వారా 340 కి పైగా కార్నియల్ అంధులకు కంటిచూపును అందించగలిగాము అని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయాలని, ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు.స్వర్గస్తులైన వారి ఇంటి వద్దకే వచ్చి నేత్రదానాన్ని సేకరిస్తామని, నేత్రదానం అంటే నల్లటి కనుగుడ్డు పై ఉండే అతి పలుచని పొరను దానం చేయటం మాత్రమే అని కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు. తమ 24×7 హెల్ప్లైన్ నంబర్లు: చంద్రశేఖర్ చిరునోముల 9948143299, కోట సరిత 9640807775 లను సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు, స్థానికులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు

# నల్లగొండ ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రి లో కొత్త లాప్రోస్కోపీ యూనిట్ ప్రారంభం

కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపీ యూనిట్ ను , పద్మ విభూషణ్ డా. నాగేశ్వర్ రెడ్డి, డా. జివి రావుతో కలిసి రాష్ట్ర రహదారులు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, అధునాతన వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి రావడమే లక్ష్యమని అందుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే ఈ సదుపాయంను కల్పించడం జరిగింది అని అన్నారు

# పారిశుధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధుల్లో అనునిత్యం నిమగ్నమై ఉండే పారిశుధ్య కార్మికుల భద్రతా, సంక్షేమానికి ప్రాధ్యాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీ సమావేశం జరిగింది. పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల ద్వారా పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు, ప్రయోజనాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడ కూడా మాన్యువల్ స్కావెంజర్స్ లేరని, 1993 నిషేధ చట్టం పకడ్బందీగా అమలవుతోందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రజిత కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టి పెండింగ్ లేకుండా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు ముఖ్యమంత్రి ప్రజావాణి మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఈరోజు ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయిప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారుప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాఎస్పీ శబరిష్ పి కోరారు.

ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు విద్యుత్ మున్సిపల్ పంచాయతీ పోలీస్ సిబ్బంది సమన్వయంతో ములుగు జిల్లా కేంద్రం తో పాటు ఏటూరు నాగారం లోని ముళ్ళకట్ట రామన్న గూడెం మంగపేట మండలాల్లో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్ శానిటేషన్ బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్, పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు